


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 133 | 05-08-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00




## మరో బాదుడుకు సిద్ధం అవుతున్న ట్రంప్

వలసలపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కారు మరో వీసా ఫీజును తెరపైకి తెచ్చింది. బడా కార్పొరేషన్ల హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు విధించేలా ప్రతిపాదనలను సిద్ధం చేస్తుంది. ఈ దిశగా 9-11 రెస్పాన్స్ అండ్ బయోమెట్రిక్ ఎంట్రీ-ఎగ్జిట్ ఫీజును వీసా రెన్యూవల్స్‌కు వర్తించేలా రూపొందించిన నిబంధనలు తుది రూల్ మేకింగ్ దశకు చేరుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇది అమల్లోకి వస్తే కంపెనీలకు హెచ్-1బీ వీసాదారులను కొనసాగించడం మరింత భారంగా మారుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

2



## పార్లమెంట్‌లో ముఖం చాటేస్తున్న మోడీ

### అయోధ్ విరాళాలపై ప్రకటన చేయాల్సిందే

### కాంగ్రెస్ ఎంపి మల్లు రవి తీవ్ర విమర్శలు

అయోధ్య రామమందిరం విరాళాల చోరీపై సభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటన చేయాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. అయోధ్య రామ మందిరానికి భక్తులు ఇచ్చిన విరాళాలు దుర్వినియోగ మయ్యాయని తెలిపారు. వీటిపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మంగళవారం ఢిల్లీలో మల్లు రవి మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై చర్చించే వేదిక పార్లమెంట్ అని చెప్పుకొచ్చారు. ఒక్కరోజు కూడా పార్లమెంట్ పని చేయకుండా వాయిదాలు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు.

2



## నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

2

ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ -ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు.

# తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

## మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు



బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మహేశ్ గౌడ్ ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు.

వార్త 2లో

## అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు



2

### ప్రత్యేక వైద్యసేవలు అందక ప్రజల ఇక్కట్లు

### కమిషనర్ లేక గాలిలో దీపంలా వైద్యవిధాన పరిషత్

### సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు.

## కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది: కెటిఆర్



హైదరాబాద్,

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా గోదావరి జలాలు ఎదురెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపిస్తోందని అన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ వరద కాలువను పునరుజ్జీవింపజేస్తూ.. వరద కాలువలోని రాంపూర్, రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసి సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ తెలంగాణ రైతుకు కాళేశ్వరం ప్రాజెక్టు భరోసాను ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా, ఈ నీటిని తమ పొలాల్లో చూస్తున్న తెలంగాణ రైతన్నలకు నిజాలేమిటో తెలుసని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ఆరోపణలు తిప్పికొట్టారు. ఎస్సారెస్పీకి కాళేశ్వరం జలాలు ఎదురెక్కుతున్న వీడియోను షేర్ చేశారు.

## చురకుగా నైరుతి కదలికలు

### ఎల్లో హెచ్చరిక జారీ చేసిన వాతావరణశాఖ

హైదరాబాద్,

నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. వీటి ప్రభావంతో హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షం కురసే అవకాశముందని వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. క్యూములోనింబస్ మేఘాల ప్రభావంతో నిన్న ఉత్తర తెలంగాణతో పాటు హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. కామారెడ్డిలో అత్యధికంగా 18.2 సెంటీ మీటర్లు, వికారాబాద్, సంగారెడ్డిలో భారీ వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు.



## విద్యారంగ సమస్యలపై దశలవారి పోరాటం

వార్త 2లో

## మత్స్యకారుల సంక్షేమానికి పూర్తి ప్రాధాన్యం: మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్,

మత్స్యకారుల సంక్షేమంపై మంత్రి వాకిటి శ్రీహరి కీలక సమావేశం నిర్వహించారు. మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, ప్రమోటర్లతో చర్చలు జరిపారు. 26 వేల చెరువులు, 100 రిజర్వాయర్లలో చేపల పెంపకంపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నారు. మత్స్యకారులకు ఇన్సూరెన్స్, మోపెడ్‌లు, రిటైల్ షాపుల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ప్రతి మూడు నెలలకు మత్స్యకార సంఘాల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం కొనసాగింపుపై సమావేశంలో చర్చించారు.పెండింగ్ బకాయిల విడుదలకు ప్రత్యేకంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మధ్యాహ్న భోజనంలో చేపలను చేర్చే ప్రతిపాదన పరిశీలనలో ఉందన్నారు. సభ్యత్వ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కోహెడ ఇంటిగ్రేటెడ్ ఫిష్ మార్కెట్ నిర్మాణం కొనసాగుతోందన్నారు. ఆన్‌లైన్‌లో చేపల విక్రయాలకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దోహదం చేస్తుందని చెప్పుకొచ్చారు. రూ.1.34 కోట్ల ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను ప్రభుత్వం క్లియర్ చేసిందన్నారు. మత్స్య సహకార సంఘాల అధ్యక్షుల ప్రోటోకాల్ అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

## మరో బాదుడుకు సిద్ధం అవుతున్న ట్రంప్

### హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

వలసలపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కారు మరో వీసా ఫీజును తెరపైకి తెచ్చింది. బడా కార్పొరేషన్ల హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు విధించేలా ప్రతిపాదనలను సిద్ధం చేస్తుంది. ఈ దిశగా 9-11 రెస్పాన్స్ అండ్ బయోమెట్రిక్ ఎంట్రీ-ఎగ్జిట్ ఫీజును వీసా రెన్యూవల్స్‌కు వర్తించేలా రూపొందించిన నిబంధనలు తుది రూల్ మేకింగ్ దశకు చేరుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇది అమల్లోకి వస్తే కంపెనీలకు హెచ్-1బీ వీసాదారులను కొనసాగించడం మరింత భారంగా మారుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సగానికి పైగా హెచ్-1బీ వీసాదారులు, ఎల్-1వీ వీసాదారులు ఉన్న అమెరికన్ కంపెనీలపై ఈ అదనపు ఫీజును విధించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ, కార్మిక శాఖ, విదేశాంగ శాఖ కసరత్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఇలాంటి బడా సంస్థలు కొత్త విదేశీ వర్కర్లను స్పాన్సర్ చేసే సమయంలో హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్లపై అదనంగా 4 వేల డాలర్ల ఫీజును చెల్లిస్తున్నాయి. ఇకపై విదేశీ ఉద్యోగిని కొనసాగించేందుకు చేసే రెన్యూవల్స్ విషయంలోనూ ట్రంప్ సర్కారు అదనపు ఫీజు విధించే అవకాశం ఉంది. అమెరికా పౌరసత్వ, వలస సేవల శాఖ లెక్కల ప్రకారం, ప్రభుత్వం జారీ చేసే హెచ్-1బీ అనుమతుల్లో అధిక శాతం రెన్యువల్స్‌కు సంబంధించినవే. 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 4.06 లక్షల హెచ్-1బీ అప్లికేషన్లను ఆమోదించగా వాటిల్లో 71 శాతం రెన్యూవల్స్‌కు సంబంధించినవేనని తేలింది. కాబట్టి ఈ ఫీజు కూడా అమల్లోకి వస్తే భారతీయులపై మరింత భారం పెరిగే అవకాశం ఉందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## పార్లమెంట్‌లో ముఖం చాటేస్తున్న మోడీ

### అయోధ్ విరాళాలపై ప్రకటన చేయాల్సిందే

### కాంగ్రెస్ ఎంపి మల్లు రవి తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

అయోధ్య రామమందిరం విరాళాల చోరీపై సభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటన చేయాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. అయోధ్య రామ మందిరానికి భక్తులు ఇచ్చిన విరాళాలు దుర్వినియోగ మయ్యాయని తెలిపారు. వీటిపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మంగళవారం ఢిల్లీలో మల్లు రవి మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై చర్చించే వేదిక పార్లమెంట్ అని చెప్పుకొచ్చారు. ఒక్కరోజు కూడా పార్లమెంట్ పని చేయకుండా వాయిదాలు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ మోదీ ప్రభుత్వానికి ఒక ఆటస్థలంగా మారిందని ధ్వజమెత్తారు. సభలో ఏ మాత్రం చర్చలేకుండా బిల్లులు ఆమోదించుకుంటున్నారని మల్లు రవి ఆగ్రహించారు. పార్లమెంట్ నడవకపోగా వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు రాజీనామా చేసిన నియోజకవర్గంలో కమలం పార్టీ అభ్యర్థి ఓడిపోయారని ఎద్దేవా చేశారు. ప్రధాని, కేంద్ర హోంమంత్రి, ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించక పోవడంతోనే బీజేపీకి వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. మూడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగితే బీజేపీ ఒక చోట మాత్రమే గెలిచిందని మల్లు రవి అన్నారు. బీజేపీ త్వరలో భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని శాంతియుతంగా ఆందోళన చేసిన విద్యార్థులపై పె÷-లలెట్ గన్స్ ప్రయోగించారని మండిపడ్డారు. ఈ విషయంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభలో వివరణ ఇవ్వాలని మల్లు రవి డిమాండ్ చేశారు.

## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

### మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీఆర్ఎస్ సిద్ధిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మహేశ్ గౌడ్ ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు. తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీసులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అఘోరాలతో క్షుద్ర పూజలు చేశారనే ప్రచారం గతంలో జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు. ఇప్పుడు హరీశ్ రావుపై వస్తున్న ఆరోపణలతో కేసీఆర్ పూజలు కూడా నిజమేనని అనిపిస్తోందన్నారు. యాదగిరిగుట్టకు వెళ్లి పొర్లు దండాలు పెట్టి మరీ ఏం చేశారో ప్రజలకు హరీశ్ రావు చెప్పాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. గతంలో మంత్రాలు, తంత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని, దేశంలోని కొన్ని రాష్టాల్లో్ర ఇలాంటి ఆచారాలను బలంగా నమ్ముతారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

## అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

ప్రత్యేక వైద్యసేవలు అందక ప్రజల ఇక్కట్లు
కమిషనర్ లేక గాలిలో దీపంలా వైద్యవిధాన పరిషత్
సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు
హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడియాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు. గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో ÷ఎఖ పరిధిలోని ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ÷ఎఖని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభుత్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావించారు. దాదాపు మూడేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టకరమని హరీశ్‌రావు అన్నారు. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతుందని తెలిపారు. రో÷-లడెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. వెంటనే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

### 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం

### 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు

### కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు

### కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం

### ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు

### నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ -ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్



పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ -ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాలు తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఊ- ఈం÷ ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## విద్యారంగ సమస్యలపై దశలవారి పోరాటం


### 7న నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసనలు

### 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు

### ఉపాధ్యాయ సంఘాల జెఏసి వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటం నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయించింది. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో యూఎస్‌పీసీ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు క్రమంగా మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిమాండ్ల పరిష్కారానికి దశలవారీ పోరాటాలు నిర్వహించాలని యూఎస్‌పీసీ నిర్ణయించింది. ఆగస్టు 7న నల్ల బ్యాడ్జీలతో పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నిరసనలు, పీఆర్‌సీ ప్రకటించేదాకా ప్రతిరోజూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని యూఎస్‌పీసీ పిలుపునిచ్చింది. ఆగస్టు 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, తహసీల్దార్లకు మెమోరాండం, 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులతో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అన్ని సంఘాలు ఐక్య పోరాటాలకు కలిసి రావాలని, ఉపాధ్యాయులు అందరూ సంఘాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యా రంగానికి 15శాతం నిధుల కేటాయింపు హామీని విస్మరించారని, నాణ్యమైన విద్య పేరుతో పాఠశాలల కుదింపునకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తున్నామని ఘనంగా ప్రకటించినప్పటికీ కేవలం యూకేజీ కే పరిమితం చేశారని, ప్రీ ప్రైమరీ తరగతులను మధ్యాహ్నం 12 గంటల వరకే నడపాలి. కానీ ప్రైవేటు పాఠశాలల్లో సాయంత్రం 4 వరకు ప్రీప్రైమరీ తరగతులు నడుస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలకు పంపితే మధ్యాహ్నం 12 తర్వాత తమ పిల్లలను ఎవరు చూసుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారని వారు వాపోయారు. ప్రాథమిక విద్యకు అవరోధంగా ఉన్న జీవో 25ను సవరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డీఈవో, రెవెన్యూ డివిజన్ కు ఒక డిప్యూటీ ఈవో, అన్ని మండలాలకు ఎంఈవో పోస్టులు మంజూరు చేయాలని, పీవో 2018 కి అనుగుణంగా సర్వీసు నిబంధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 లోగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, టెట్ లో సర్వీసు వెయిటేజీ ఇవ్వాలని, స్పెషల్ టెట్ ను స్జబెక్టు వారీ పేపర్లతో నిర్వహించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, విద్యా శాఖ లో బీసీ, గిరిజన గురుకులాల టైంటేబుల్ మార్చాలని, మోడల్, ఎయిడెడ్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు. కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, జీవో 190 అమలు చేయాలని, 5 వాయిదాల కరువు భత్యం (ఆం), పీఆర్‌సీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను ప్రతినెలా రూ. 2000 కోట్ల చొప్పున విడుదల చేయాలని, హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలుకు చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చావ రవి, ఏ వెంకట్(టీఎస్ యూటీఎఫ్), సీహెచ్ అనీల్ కుమార్, ఎన్ తిరుపతి(టీపీటీఎఫ్), ఎం సోమయ్య, టీ లింగారెడ్డి(డీటీఎఫ్), కొమ్ము రమేష్ (బీటీఎఫ్), మేడి చరణ్ దాస్ (ఎస్సీ, ఎస్టీ టీఎఫ్), ఎస్ హరికిషన్ (టీటీఏ), బీ కొండయ్య (ఎంఎస్‌టీఎఫ్), వై విజయ కుమార్, రవీందర్ (ఎస్సీ, ఎస్టీ యూఎస్) పాల్గొన్నారు.



shutterstock.com · 2473734311

## నూతన కలెక్టరేట్ ఆర్చిఆకర్షణీయంగా నిర్మించాలి

### ప్రధాన గేటు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలి..

### అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి..

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, ఆగస్టు 4 ( అక్షర కలం ):

నూతన కలెక్టరేట్‌లో నిర్మిస్తున్న ఆర్చి ఆకర్షణీయంగా, నాణ్యతతో, జిల్లాకు గుర్తింపుగా ఉండేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం నూతన కలెక్టరేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్చి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్చి నుంచి ప్రధాన రహదారి వరకు ఉన్న పరిసరాలను సుందరంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రధాన గేటు నిర్మాణంతో పాటు రహదారి, ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నిర్మాణ పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా ఆర్చి నిర్మాణం ఉండాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను సమన్వయంతో నిర్వహిస్తూ కలెక్టరేట్ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, ఆర్ అండ్ బి ఈఈ కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి అర్హులను పారదర్శకంగా గుర్తించాలి

### వార్డుల వారీగా జాబితా సిద్ధం చేయాలి..

### క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, ఆగస్టు 4 (అక్షర కలం ): డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపికను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్లతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, అర్హులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో దరఖాస్తును కనీసం రెండుసార్లు పరిశీలించి, అర్హత ప్రమాణాల ప్రకారమే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. సరైన కారణం లేకుండా ఏ ఒక్క దరఖాస్తును తిరస్కరించవద్దని సూచించారు. ప్రతి వార్డులో క్షేత్రస్థాయికి వెళ్లి దరఖాస్తుదారుల వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పారదర్శకంగా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియను నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ, తమ మున్సిపాలిటీ పరిధిలో అర్హుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కిషన్ మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, మిగిలిన ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# శ్రీరంగవరం పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డా. కె. ఆనంద్

- ఆరోగ్య సేవలపై సమీక్ష..
- నాణ్యమైన సేవలందించాలని సూచన



**మేడ్చల్, ఆగస్టు 4 (అక్షరకలం ప్రతినిధి):**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య సేవల అమలు తీరును మంగళవారం సమీక్షించారు. జాతీయ ఆరోగ్య మిషన్ మార్గదర్శకాల ప్రకారం ఔట్‌పేషెంట్ సేవలు, గర్భిణీలు, శిశు ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమం, ఔషధ నిల్వలు, ప్రయోగశాల సేవలు, రికార్డుల నిర్వహణ, హాజరు పట్టికలు, పరిశుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఫార్మసీ, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవల నాణ్యతపై ఆరా తీసిన ఆయన, సేవలను మరింత మెరుగుపర్చేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బందితో సమావేశమైన డా. కె. ఆనంద్‌కు కేంద్రంలో ఎదురవుతున్న పరిపాలనా, మౌలిక సదుపాయాల సమస్యలను వివరించారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గతంలో ఇదే శ్రీరంగవరం పీహెచ్‌సీలో వైద్యాధికారిగా సేవలందించిన డా. కె. ఆనంద్ జిల్లా వైద్యాధికారిగా తిరిగి కేంద్రాన్ని సందర్శించడం సంతోషంగా ఉందని సిబ్బంది తెలిపారు. తనకు శ్రీరంగవరం పీహెచ్‌సీతో ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న డా. కె. ఆనంద్, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

# పీ కే ఓ సి డిప్ సైడ్ గని మణుగూరుకు మణిహారం...

హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...



**అక్షర కలం/ పినపాక.**

మణుగూరు సింగరేణి ఏరియాకు మణిహారం లాంటిదని, వీలైనంత త్వరగా ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభించి, గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించి మణుగూరుకు పేరు నిలబెట్టాలని మంగళవారం ఒక ప్రకటనలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా పీ కే ఓ సి డిప్ సైడ్ గని సింగరేణి కార్మికులకుస్వీట్లు పంపిణీ చేశారు. ప్రతిష్టాత్మక పీ కే ఓ సి డిప్ సైడ్ గనిని సింగరేణికి కేటాయించిన కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం గనిలో జరిగిన పిట్ మీటింగ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశానికి ఏరియా ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ,ఒక సింగరేణి కార్మికుని కొడుకుగా తనకు ఇది గర్వకార ణమని అన్నారు. మణుగూరు మనుగడ కోసం ఈ గనిని సింగరేణికి కేటాయించేందుకు తాను ఎమ్మెల్యేగా గ్రౌండ్ వర్క్ చేశానని తెలిపారు. ఈ ప్రక్రియలో అన్ని విధాలుగా సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,మంత్రులు భట్టి విక్రమార్క కి, శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, శ్రీ తుమ్మల నాగేశ్వరావు కి మరియు ఐ ఎన్ టి యు సి నాయకులకు, సింగరేణి అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పీ కే ఓ సి డిప్ సైడ్ గని వివరాలు ఎలా ఉన్నాయి, గని జీవిత కాలం 20 సంవత్సరాలు. బొగ్గు నిల్వలు, 181 మిలియన్ టన్నులు, బొగ్గు గ్రేడ్: సగటున జి-8 నాణ్యమైన బొగ్గువార్షిక లాభాలు, సుమారు 1500 కోట్లు,భూమి విస్తీర్ణం: 607 హెక్టార్లు, ఎక్కువ అటవీ ప్రాంతం ఉపాధి 1000 మంది కాంట్రాక్ట్ కార్మికులు,1500 మందికి పైగా ఓబీ వర్కర్లకు ఢోకా ఉండదు. ప్రయోజనం సింగరేణి పర్మినెంట్ కార్మికులకు ట్రాన్స్ఫర్ ఇబ్బందులు ఉండవు. ఎమ్మెల్యే రాకతో కార్మికులు, అధికారులు, సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు అనే తేడా లేకుండా అందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గనిలో పండుగ వాతావ రణం నెలకొంది. కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ నాయకులు. త్యాగరాజన్, ఏరియా ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి సిల్వేరు గట్టయ్య, దాట్ల సందీప్, జీవరత్నం, రామారావు, ఎం శ్రీనివాస్, భాగం రవి, దశరథ్, మల్లేష్ యాదవ్, అనిల్ యాదవ్, ప్రతాపరెడ్డి, పిట్ సెక్రటరీస్, మల్లికార్జున్, మల్లేష్, రామకృష్ణ, అభిలాష్, రాము, అక్రమ్, గంగయ్య, యాకూబ్ పాషా, ఇంతి యాజ్ పాషా,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పిరినాకి నవీన్, గాండ్ల సురేష్, పాల్వంచ రాములు తదితర నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ఇల్లందు కూరగాయల మార్కెట్ చిరువ్యాపారుల సమస్యలు తెలుసుకున్న శాసన సభ్యులు కోరం కొమరయ్య

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

ఇల్లందు మార్కెట్ చిరు వ్యాపారస్థులసమస్యలు తెలుసుకునేందుకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వారితో మంగళవారం మున్సిపల్ చాంబర్లో సమావేశమయ్యారు. నూతన మార్కెట్ లో చిరు వ్యాపారస్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే ఆరాతీశారు. వ్యాపారస్థులందరి సమూహిక నిర్ణయం ప్రకారం,కమిటి ఏర్పాటు చేసుకొని ఒకేటే ధర విధానం పాటించాలని ఎమ్మెల్యే సూచన చేశారు. చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట ప్రభుత్వం కొట్ల రూపాయలు వెచ్చించి,చిరు వ్యాపారస్థుల కోసం నూతన నిర్మాణాలు చెపట్టిందని ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వ్యాపారస్థులకు గుర్తు చేసారు. కొద్ధిరోజులలో మార్కెట్ చుట్టూ షెడ్స్ నిర్మాణం చెపట్టనున్నామని, అప్పటి వరకు చిరు వ్యాపారస్థులందరు ఐకమత్యంతో కొనసాగాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇల్లందు పురపాలక చైర్మెన్ దొడ్డా కిరణ్ మిత్ర డానెయల్ ఇల్లందు పురపాలక కమిషనర్ సందీప్,ఇల్లందు టౌన్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు బోళ్ళ సూర్యం, కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, మాజీ టౌన్ అధ్యక్షులు దొడ్డా డానెయల్, చిరు వ్యాపారులు తదితరులు పాల్గోన్నారు.




# దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు

## తెలంగాణకు రూ. 9.19 కోట్లు విడుదల

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నకు సమాధానమిచ్చిన కేంద్ర సామాజిక న్యాయ మంత్రి బీఎల్.వర్మ

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:**

దేశంలోని దివ్యాంగులకు మెరుగైన వసతులు, అభ్యసన అవకాశాలు కల్పించడంలో భాగంగా 'సుగమ్య భారత్ అభియాన్' అమలుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత



మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి బీఎల్(బన్వారీలాల్ ). వర్మ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.
?తెలంగాణకు అందిన నిధులు ?సుగమ్య భారత్ అభియాన్ కింద 2015-16 నుంచి 2024-25 వరకు తెలంగాణ రాష్ట్రానికి వివిధ ఏళ్లలో కలిపి మొత్తం రూ. 9.19 కోట్లు (రూ. 919.24 లక్షలు) విడుదల కాగా.. ఇందులో రాష్ట్రం ఇప్పటివరకు మొత్తం రూ. 4.56 కోట్లు (రూ. 455.63 లక్షలు) నిధులను వినియోగించినట్లు మంత్రి వెల్లడించారు.
?యూడీఐడీ (ఖ౹ఙ×ఙ) పోర్టల్ వివరాలు
దివ్యాంగులకు డిజిటల్ పద్ధతిలో సేవలు అందించేందుకు నిర్వహిస్తున్న యూడీఐడీ పోర్టల్ ద్వారా దేశవ్యాప్తంగా 1,40,68,994 మంది అనుసంధానం కాగా... తెలంగాణ రాష్ట్రంలో 9,07,019 మంది అనుసంధానమైనట్లు తెలిపారు.

**?బడి మానేసే విద్యార్థుల కోసం ప్రత్యేక చర్యలు**

దివ్యాంగ విద్యార్థులు చదువు మధ్యలో మానేయకుండా నిరోధించేందుకు 'సమగ్ర శిక్షా అభియాన్' ద్వారా పలు చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. ఏటా రూ. 3,500 చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ?బాలికల విద్యను ప్రోత్సహించేందుకు డీబీటీ ద్వారా ఏటా రూ. 2,000 చొప్పున స్టైపెండ్ అందజేసి ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు.

# శ్రీసీతారామచంద్రస్వామి వారిఆలయ పున ర్నిర్మాణ పనులనం నిర్దేశితగడ వులోగాపూర్తిచేయాలి. జిల్లా కలెక్టర్ అంకిత్,

**అక్షర కలం భద్రాచలం**

వచ్చేఏడాదినిర్వహించనున్నగోదావరిపుష్కరాలనాటికిభద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో చేపడుతున్న పునర్నిర్మాణ,అభివృద్ధి పనులనుప్రణాళికాబద్ధంగా,నాణ్యతప్రమాణాలకుఅనుగుణంగా నిర్దేశితగడువులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్అంకిత్,సంబంధితఅధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్,భద్రాచలం సబ్ కలెక్టర్. మృణాల్. శ్రేష్ట,తోకలసిభద్రాచలంశ్రీసీతారామచంద్రస్వామివారిదేవస్థానంలో జరుగుతున్నపునర్నిర్మాణ, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో విస్తృతంగాపరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా జిల్లాకలెక్టర్ఉత్తరద్వారదర్శనంవద్దజరుగుతున్ననిర్మాణపనులను పరిశీలించారు. ఈసందర్భంగాపనులకుసంబంధించినడ్రాయింగ్స్‌నుపరిశీలిస్తూ నిర్మాణాల రూపకల్పన,పనుల నాణ్యత,అమలు తీరు,పురోగతిపై అధికారులనువివరాలుఅడిగితెలుసుకున్నారు. ఉత్తర ద్వార దర్శనం నిర్మాణ పనులను ముక్కోటి ఏకాదశి నాటికి తప్పనిసరిగా పూర్తిచేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బంది,యంత్రాలను వినియోగించి పనులనుమరింతవేగవంతంచేయాలని సూచించారు. అనంతరంతూర్పు వైపు నుంచి ఆలయంచుట్టూప్రదక్షిణ మార్గంలో పర్యటిస్తూ తూర్పు,దక్షిణ, పడమరవైపులాకొనసాగుతున్నపునర్నిర్మాణ,అభివృద్ధిపనులనుప రిశీలించారు. ప్రతినిర్మాణానికిసంబంధించిన డ్రాయింగ్స్‌నుపరిశీలిస్తూఅధికారులు,ఇంజినీర్లను పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలరూపకల్పనలో ఆలయ ప్రాచీనతకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా



పాటించాలనిసూచించారు. ప్రతిపనినిప్రణాళికాబద్ధంగా,నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలనిఆదేశించారు. ఆలయం నుంచి గోదావరి ఘాట్ వరకు ఉన్నమార్గాన్నిజిల్లాకలెక్టర్. కాలినడకనపరిశీలించారు. గోదావరిపుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఈ మార్గంలో రాకపోకలు సాగించే నేపథ్యంలోరోడ్డువిస్తరణ,పాదచారుల మార్గాలు,పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యం,విద్యుత్ వెలుగులు,భద్రతా ఏర్పాట్లు,సూచిక బోర్డులు,ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలపైసంబంధితశాఖలఅధికారులకుపలుసూచనలుచేశారు .ఆయం నుంచి ఘాట్ వరకు రోడ్డు విస్తరణ పనులనుపుష్కరాలనాటికిపూర్తిచేసి భక్తులకుఎలాంటిఅసౌకర్యంకలకుండాఅన్నిమౌలికవసతులుకల్పించాలని ఆదేశించారు. అనంతరంచిత్రకూట మండపంవద్దకొనసాగుతున్నతొలగింపుపనులనుపరిశీలించారు. మండపంలోని పురాతన రాతి స్తంభాలు, శిల్పసంపదకుఎలాంటినష్టంకలగకుండాశాస్త్రీయపద్ధతిలోఅత్యంతజాగ్రత్తగా తొలగింపుప్రక్రియచేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రాతి స్తంభాలనుగుర్తింపుసంఖ్యలతో నమోదు చేసినిపుణులపర్యవేక్షణలో భద్రపరుస్తున్నట్లుతెలిపారు. ఈతొలగింపు ప్రక్రియను మూడు రోజుల్లో పూర్తిచేస్తామనిఅధికారులుతెలిపారు. పురాతనవారసత్వసంపదకు ఎలాంటినష్టంకలగకుండాప్రతిపనినిఅత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ఆదేశించారు. అనంతరంభద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికిచేరుకున్నజిల్లాకలెక్టర్‌కు ఆలయఅధికారులు,అర్చకులుఘనస్వాగతం పలికారు. వేద పండితులు వేదాశీర్వచనం అందించగా,జిల్లా కలెక్టర్. శ్రీసీతారామచంద్రస్వామివారినిదర్శించుకునిప్రత్యేకపూజలునిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులుస్వామివారితీర్థప్రసాదాలు,శేషవస్త్రాలనుఅందజేసిఆశీర్వదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ,భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకుఈ ఏడాదిమార్చినెలలోరాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,చేతుల మీదుగా శంకుస్థాపన జరిగినట్లు తెలిపారు. రాష్ట్రరెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార ಆ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి. శ్రీనివాస్. రెడ్డి,ఆదేశాలమేరకు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించేందుకుఈపర్యటనచేపట్టినట్లు తెలిపారు .వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి ఆలయ అభివృద్ధి పనులనుపూర్తిచేసేలక్ష్యంతోప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలుచేపడుతోందనా ్నరు. అన్నిపనులు నిర్దేశితగడువులోగాపూర్తయ్యేలాఅవసరమైనపరిపాలనా,సాంకేతిక, ఆర్థిక చర్యలను సమన్వయంతోఅమలుచేస్తున్నామని తెలిపారు. పనుల్లోఎలాంటిజాప్యం లేకుండా మరింత వేగవంతంగాపూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఆలయఅభివృద్ధిపనులపర్యవేక్షణనుమరింతసమర్థవంతంగానిర్వహించేందుకురోడ్లుఆభవనాల శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాచీనత,ఆధ్యాత్మికవిశిష్టతకుభంగంకలగకుండానాణ్యతప్రమాణాలనుపాటిస్తూనిర్మాణపనులుచేపట్టాలని సూచించారు. భక్తులకు మెరుగైన దర్శనసౌకర్యాలు,విశాలమైనంరాక పోకలమార్గాలు,ఆధునికమ ౌలికవసతులుకల్పించిగోదావరిపుష్కరాలనాటికి అన్నిప్రధానపనులనుపూర్తిచేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో భద్రాచలం తాసిల్దార్ రవికుమార్,పంచాయతీ ఈవో,ఆర్ అండ్ బి శాఖ ఈఈ నాగేశ్వరరావు,దేవాదాయ శాఖ అధికారులు,రోడ్లు ಆ భవనాల శాఖ ఇంజినీర్లు,సంబంధిత శాఖల అధికారులు,నిర్మాణసంస్థప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ రహ దారిని బ్లాక్ చేస్తే పురుగుల మందు తాగి చస్తానన్న నిమ్మల రాములు.

## బాలాజీ నగర్ రహదారిలో అడ్డంగా పోసిన మట్టి కుప్పలను చదునుచేయాలని సెక్రెటరీని నిలదీసిన గ్రామ ప్రజలు.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

ఇల్లందు మండలంలోని పట్టణ శివారు ప్రాంతమైన బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ప్రధాన రహదారిలో రాకపోకలకు వీలు లేకుండా పెద్ద ఎత్తున లారీలతో పోసిన మట్టి చదును చేయాలనీ కోరుతూ గ్రామపంచాయతీ సెక్రటరీ రాజుకు వినతి పత్రం అందచేశారు. మంగళవారం సంజయ్ నగర్, ఆజాద్ నగర్, బాలాజీ నగర్ ప్రజలు రహదారికి అడ్డంగా వున్న మట్టిని వెంటనేచదును చేయాలనీ సెక్రటరి రాజును నిలదీశారు. వారం రోజులుగా లారీల కొద్దీ మట్టిని గోతిలో పోయకుండా చేయడంతో మూడు వీధుల ప్రజలు వారం రోజులుగా ఇల్లందు ప్రధాన రహదారికి వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో పలు ఇబ్బందులకు గురయ్యారు. ఆటోలు ఈ వీధులకు రావాలంటే 30 రూపాయల ఛార్జీ అయిపోయేదని, రహదారిలో అడ్డంగా మట్టి పోయడం మూలంగా ఆటోలు చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని ఆటో డ్రైవర్లు 50 రూపాయలు పెంచి అడుగుతున్నారని ప్రజలు వాపోతున్నారు. బాలాజీ నగర్



గ్రామపంచాయతీ రహదారిని బ్లాక్ చేసి పాలిటెక్నిక్ కాలేజ్ నిర్మించాలని, లేబర్ కార్యాలయాన్ని నిర్మించాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా ప్రజలకు తెలిసి భయాందోళనకు గురైయ్యారు. బాలాజీ నగర్ రహదారిని బ్లాక్ చేస్తే పురుగుమందు తాగి చస్తామని గ్రామ పెద్దలు నిమ్మల రాములు పంచాయతీ సెక్రెటరీని హెచ్చరించారు. గత 40 సంవత్సరాలుగా ఇల్లందు ప్రధాన రహదారికి వెళ్లేందుకు ఈ మార్గం గుండా నే వందలాది మంది నడుస్తున్నారని, ఇలాంటి రహదారిని బ్లాక్ చేసి అభివృద్ధి చేస్తామంటే కుదరదని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ అభివృద్ధి అయినా చేయాలి తప్ప ప్రజలను గోస పెట్టి అభివృద్ధి చేస్తామంటే అది నిజమైన అభివృద్ధి కాదని స్వార్థం తప్ప మరేది కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధికి తాము ఆటకం కాదని అభివృద్ధి చేయాలని కానీ ప్రజల సంక్షేమాన్ని ప్రజల మౌలిక వసతులను ప్రజల దృష్టిలో పెట్టుకొని వారికి ఇబ్బంది కలగకుండా అభివృద్ధి పనులు చేయాలని ప్రజలు పేర్కొంటున్నారు. బాలాజీ నగర్, సంజయ్ నగర్, ఆజాద్ నగర్, కోర గుట్ట ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బాలాజీ గ్రామపంచాయతీ రహదారిని బ్లాక్ చేస్తే ఊరుకోమని కేసులు పెట్టిన శిక్షలు వేసిన ఈ బాలాజీ నగర్ రహదారిని బ్లాక్ చేయించ నీయమని ప్రజలు హెచ్చరించారు. ఈ రహదారిని బ్లాక్ చేస్తే భవిష్యత్తులో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలకు అంబులెన్స్ లు వంకరగ వున్న దారి నుంచి ప్రయాణం చేయాలంటే రాలేక ఆలస్యంతో ఈలోగా ప్రాణం పోయే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు పేర్కొంటున్నారు. బాలాజీ నగర్ రహదారిని బ్లాక్ చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని ఎమ్మెల్యే కోరం కనకయ్య గారికి, బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి అమ్మగారికి మూడు వీధుల ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. అనేక సంవత్సరాలుగా ఉన్న ఈ ప్రధాన రహదారిని బ్లాక్ చేయకూడదని బ్లాక్ చేయ పూనుకుంటే ప్రాణాలైనా అడ్డుపెట్టి అడ్డుకుంటామని ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో ఉన్న రహదారి మాదిరిగా సంజయ్ నగర్ ప్రజలకు నేరుగా దారి చూపకుండా అడ్డుగా ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించడం వలన సంజయ్ నగర్ ప్రజలు వంకరగా వెళ్లవలసి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇల్లందు ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న బాలాజీ నగర్ గ్రామపంచాయతీ రహదారిని బ్లాక్ చేస్తే రవాణా సౌకర్యం దూర భారమవుతుందని ఈ విషయాన్ని గ్రహించి ఎమ్మెల్యే గారు సర్పంచ్ గారు బాలాజీ నగర్ ప్రధాన రహదారికి అడ్డంగా ఎలాంటి పనులు నిర్మించకూడదని ప్రజలు అభ్యర్థిస్తున్నారు. ఎంతో విశాలమైన స్థలం ఉండగా ప్రజలు నడిచే రహదారని మూసి వేయకూడదని ప్రజలు వేడుకుంటున్నారు. ప్రజల మొర వినకుండా రోడ్డును బ్లాక్ చేసే ప్రయత్నాలు చేస్తే కింది స్థాయినుండి జిల్లా, రాష్ట్రస్థాయి వరకు, అధికారులను,మంత్రులను, సి ఎం ను కలసి వినతి పత్రాలు ఇస్తామని,పలు పార్టీల, సంఘాల అండతో ధర్నాలు రాస్తారోకోలు చేస్తూ పోరాటం ఉధ్రుతం చేసేందుకు వెనుకాడ పోమని ప్రజలు, గ్రామ పెద్దలు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్పార్టీ మండల మాజీ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి పులి సైదులు, ఇల్లందు మాజీ వైస్ ఎం పి పి దాస్యం ప్రమోద్ కుమార్,బాలాజీ గ్రామ పంచాయతీఉప సర్పంచ్ కట్టొజీ ఈశ్వరమ్మ, పంచాయతి సెక్రటరీ రాజు, గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పరిమళ కాలనీవాసులకు ప్రత్యేక వైద్య శిబిరం.. సమగ్ర ఆరోగ్య పరీక్షలు

**జమ్మికుంట, ఆగస్టు 4 (అక్షర కలం):**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధా రాజేంద్ర ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం తనుగుల గ్రామపంచాయతీ పరిధిలోని పరిమళ కాలనీలో సమగ్ర వ్యాధి నిర్ధారణ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో హెచ్ఐవీ, హెపటైటిస్-బి, సిఫిలిస్, క్షయ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి రోగులకు కౌన్సెలింగ్ అందించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రభుదాస్ శిబిరాన్ని సందర్శించారు. డాక్టర్ సుధా రాజేంద్ర మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో పాటు డ్రైడే నిర్వహణపై అవగాహన కల్పించారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులకు పాదరక్షలు పంపిణీ చేయగా, బీపీ, షుగర్ బాధితులు ప్రభుత్వ ఆస్పత్రుల మందులనే వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఐసీటీసీ, ఎన్‌టీఈపీ, లెప్రసీ విభాగం అధికారులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# హామీలను మోసగిస్తున్న పాలకులు !

తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తోంది. ప్రధాన సమస్యలపై ఇప్పటికీ స్పష్టత లేకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ముఖ్యంగా ధరణి విషయంలో ఎన్నో చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటికీ దీనిపై స్పష్టత లేదు. ఎన్ని భూములు అన్యాకాంత్రం అయ్యాయో తెలియదు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్య తీసుకోలేదు. దేవాదాయ భూములు తెలంగాణలో వేల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. కొందరు దౌర్జన్యంగా అవి పట్టాలు చేయించుకుని, రైతుభరోసా కూడా పొందుతున్నారు. ఈ భూములను స్వాధీనం చేసుకోవడంలో గత కెసిఆర్ ప్రభుత్వం, రేవంత్ ప్రభుత్వం కూడా విఫలమయ్యింది. మంత్రి కొండా సురేఖ ఉత్సవ విగ్రహంలా తయారయ్యారన్న విమర్శలు ఉన్నాయి.

ఎపిలో కూడా ఇలాంటి భూములపై చంద్రబాబు ఒక్కమాటా మాట్లాడడం లేదు. ఇకపోతే కాళేశ్వరంపై విమర్శలు తప్ప ఉన్న ప్రాజెక్టును ఉపయోగించుకునే ఆలోచన చేయడంలేదు. జర్నలిస్టుల అక్రిడిటేషన్లపై గందరోగళం జరుగు తోంది. దీనిని సజావుగా పరిష్కరించడం లేదు. కోర్టుల్లో కేసులు కూడా దాఖలు అయ్యాయి. జర్నలిస్టులు ఇంటిస్థలాలు, ఆరోగ్య కార్డులు ఊసే లేదు. ఇప్పటికే ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేటాయించిన 70 ఎకరాల భూమిని కాజేసే కుట్రలు మొదలయ్యాయి. సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపి, వేలకోట్ల విలువ చేసే భూమిని లాగేసుకుని, జర్నలిస్టులకు మొడిచేయి చూపేందుకు రంగం సిద్ధం చేశారు. ఇందులో కొందరు జర్నలిస్టుల పాత్రకూడా ఉంది. జర్నలిస్టులకు అన్యాయం చేయడంలో టిడిపి ప్రభుత్వం, జగన్ ప్రభుత్వం కూడా ఎపిలో ఇదే తరహా పోకడలు సాగించింది. ఇక అన్నింటికన్నా పెద్ద సమస్య నిరుద్యోగ సమస్య. మొన్నటికి మొన్న ఢిల్లీలో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళనలకు మద్దతు తెలిపిన రాహుల్, రేవంత్ రెడ్డిలు తెలంగాణ నిరుద్యోగుల ఆందోళనలకు మాత్రం సమాధానం చెప్పడం లేదు. ఇక్కడా అలాంటి ఉద్యమం వస్తే తప్ప వీరు స్పందించేలా లేరు. క్యాలెండర్లు మారాయి కానీ కొలువులు మాత్రం రావడలేదని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలిస్తానన్న కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు దాటినా నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు. ఇటీవలే సిఎం రేవంత్ 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. అంటే ఆయన ఇచ్చిన హామీని ఆయనే నెరవేర్చలేదని చెబుతున్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు రెండేండ్లు పూర్తయినా.. నోటిఫికేషన్లు విడుదల చేయలేదు. నోటిఫికేషన్లపై మాట తప్పిన సర్కార్ మీద నిరుద్యోగులు ఆగ్రహంగా ఉన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్.. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ.. నాలుగువేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి.. ఇదీ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ. కానీ, అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించింది. జాబ్ క్యాలెండర్ జాడ లేదు. నిరుద్యోగ భృతి ఊసులేదు. 'ఇదిగో మా నిబద్ధత..' అంటూ 2024 ఆగస్టు 2న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టారు. 15 రకాల నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పారు. ఈ క్యాలెండర్ గడువు కూడా ముగిసింది. కానీ, అందులో పేర్కొన్న ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల కాలేదు. 2025 ఆగస్టు 2,శనివారంతో 2026 ఆగస్టు 2 కూడా గడిచిపోయింది.రెండేండ్ల గడువు పూర్తయ్యింది. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు విలువ లేకుండా పోయింది. నిరుద్యోగ యువతను తమవైపు తిప్పుకొనేందుకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ ప్రకటించింది. దీనిని ఎన్నికల మ్యానిఫెస్టోలో సైతం పొందుపరిచింది. కానీ, డిక్లరేషన్‌లో ప్రకటించిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. ఉద్యోగాలొచ్చే వరకు యువతకు నెలకు రూ. 4వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని కూడా కాంగ్రెస్ నేతలు మరచిపోయారు. అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చలేదు. రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు, రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామన్న హామీని పట్టించుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఏటా దాదాపు 9వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అవుతున్నట్లు అంచనాలు ఉన్నాయి. వీరితోపాటు విద్యుత్తు సంస్థలు, పలు బోర్డులు, విభాగాల్లోనూ పెద్దఎత్తున ఉద్యోగ విరమణ పొందుతున్నారు. తాజా గణాంకాల ప్రకారం పాఠశాల విద్యాశాఖలో 14వేలకుపైగా టీచర్



పోస్టులు ఖాళీగా ఉన్నాయని అంటున్నారు. యూనివర్సిటీల్లో 2వేలకుపైగా బోధన, మరో 2,800 బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గురుకులాల్లో ఆరువేలు, ఆర్టీసీలో మూడువేలకుపైగా, పోలీసుశాఖలో 17వేలకుపైగా ఖాళీలున్నాయి. ఎక్సైజ్ శాఖలో వెయ్యి, అంగన్‌వాడీల్లో 15వేలకుపైగా, మైనారిటీ సంక్షేమ శాఖలో మూడువేలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇలా పలు శాఖల్లో పెద్దఎత్తున ఖాళీలున్నా సర్కార్ నోటిఫికేషన్లు విడుదల చేయడంలేదన్న ఆందోళన నిరుద్యోగుల్లో ఉంది. మరోవైపు రాష్ట్రంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండటం గమనార్హం. మూడు లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులుంటే అంతే స్థాయిలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. దీనికి గత కెసిఆర్ ప్రభుత్వం ప్రధాన దోషిగా ప్రకటించాలి. ఇంటికో ఉద్యోగం అంటూ మోసం చేసి, అలా అనలేదని బుకాయించారు. లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెట్టుమీద ఆకులతో ఇస్తార్లు కుట్టినట్లు లెక్కలు చెప్పారు. ఏతావాతా ఎవరు అధికారంలోకి వచ్చినా తమ స్వప్రయోజనాలు తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని తేల్చారు. అలు కెసిఆర్, రేవంత్, చంద్రబాబు, జగన్ ఎవరైనా ప్రజలు మాటలతో బురిడీ కొట్టించడంలో ఆరితేరారు.

# సచివాలయంలో 'టీ-ఫైబర్'పై మంత్రి శ్రీధర్ బాబు కీలక సమీక్ష.

హాజరైన సీఎస్ సంజయ్ జాజు, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, టీ-ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్ :

హైదరాబాద్: ఆగస్టు 4( అక్షర కలం న్యూస్ ):

?సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కేవలం టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.?గడువులోగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్ సేవలు అందించేలా ఏర్పాట్లు చేయాలని టీ ఫైబర్



అధికారులతో పేర్కొన్నారు.సెప్టెంబర్ 1 తర్వాత ప్రైవేట్ ఆపరేటర్లకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్నెట్ నిమిత్తం ఎలాంటి బిల్లులు చెల్లించొద్దని అధికారులను ఆదేశించారు మంత్రి దుద్దీళ్ల.?ప్రతిష్టాత్మక 'ఫ్యూచర్ సిటీ'కి కూడా పూర్తిస్థాయిలో టీ-ఫైబర్ ఇంటర్నెట్ సేవలు అందేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు.రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికి ఇంటర్నెట్' ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కూడా అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రమాద సమయం నుంచి అంత్యక్రియల వరకు అండగా..

మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, ఇందిరమ్మ ఇళ్లు..

జగిత్యాల/ధర్మపురి ఆగస్టు 4 (అక్షర కలం) రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మరో మారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం వడ్డెర కాలనీ ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు మరణించిన విషయం తెలిసినప్పటి నుంచి విద్యార్థుల అంత్యక్రియలు పూర్తి అయ్యే వరకు జగిత్యాల జిల్లా అధికారులను అప్రమత్తం చూస్తూ అడుగడుగునా బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. జగిత్యాల రూరల్ మండలం టీఆర్ నగర్ కి చెందిన సుశాంత్ 4వ తరగతి, నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ కి చెందిన విష్ణు 5వ తరగతి విద్యార్థులు మల్యాల ఎస్సీ హాస్టల్ లో ఉంటూ వడ్డెర కాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు బయటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే.. విద్యార్థుల మృతి పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచారం వ్యక్తం చేసి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి చేతులు దులుపుకోలేదు.. బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు.



మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే విధానంగా చర్యలు తీసుకుంటామని విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా తక్షణ సహాయం కింద ప్రభుత్వం తరఫున రూ. 25వేల నగదు సహాయం అందించడంతోపాటు మృతదేహాలను జగిత్యాల నుండి వారి ఇంటికి తరలించడానికి అవసరమైన అంబులెన్స్ ప్రభుత్వం ద్వారా ఇప్పించారు. అంతర్ రాష్ట్ర పర్యటనలో ఉన్నప్పటికీ అనుకూలం బాధిత కుటుంబాలను సహాయం అందించాలని అధికారులను అప్రమత్తం చేస్తు మంత్రి అడ్లూరి తీసుకున్న చర్యల పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

## జూరాల ప్రాజెక్టు తో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు.

వరద నీటిని సద్వినియోగం చేసుకోవాలి.

జూరాల కుడి కాలువ ద్వారా ఆర్డీఎస్ లింక్ కెనాల్స్ కు నీటిని మళ్ళించాలి.

వేసవిలో తాగునీటి కొరత లేకుండా ప్రణాళిక అవసరం.

కాలువలు, ఇతర మరమ్మత్తుల పనులు వేసవిలోనే పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

జూరాల ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్.

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

జూరాల ప్రాజెక్టు పరిధిలో చేపట్టిన జిల్లాలోని వివిధ ఎత్తిపోతల పథకాలతో ప్రస్తుతం వస్తున్న వరద నీటితో అన్ని రిజర్వాయర్లను నింపుకోవడంతో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీటిని అందించవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మ్యాపును, వివిధ రిజిస్టర్ లను పరిశీలించారు. కర్ణాటక ప్రాజెక్టుల నుంచి కొద్దిరోజులుగా కృష్ణా నదికి పెద్ద ఎత్తున వరద వస్తుండడంతో జూరాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం, గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న, ఎత్తిపోతల పథకాలకు, సమాంతర కాలువలకు వినియోగిస్తున్న వరద నీటి, తదితర వివరాలను సంబంధిత



ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ గేట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడి యంత్రాల పనితీరు, సిబ్బంది వివరాలను అడిగారు. పవర్ హౌస్ నుంచి ఉత్పత్తి అయ్యే జలవిద్యుత్ గురించి అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూరాల కుడి కాలువ లైనింగ్ మరమ్మత్తులు, ఇతర పనులను వేసవిలోనే పూర్తి చేయాలని చివరి ఆయకట్టుకు కూడా సాగునీరు అందాలంటే కాలువల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టుల నిర్వహణకు వచ్చే నిధులను ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకుంటే ఎలాంటి సమస్య ఉండదన్నారు. జూరాల కుడికాలువ ద్వారా ఆర్డిఎస్ పరిధిలోని లింక్ కెనాల్సు కు నీటిని మళ్లించేందుకు ప్రయత్నించాలని, ఫలితంగా అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నప్పటికీ కాలువల పరిధిలోని రైతులు ప్రస్తుతం నీటిని విడుదల చేస్తుండడంతో వరి సాగు చేసే అవకాశం ఉందన్నారు. వరి పండించే రైతుల పంటలు చేతికొచ్చే వరకు కాలువల ద్వారా వరి సాగుకు నీటి లభ్యత గురించి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని గూడెం దొడ్డి, ర్యాలంపాడు, తదితర రిజర్వాయర్లను ప్రస్తుతం వస్తున్న వరద నీటితో పూర్తి స్థాయిలో నింపుకోవాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ప్రణాళికతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. జూరాల గేట్లు తెరవడంతో సెలవు రోజుల్లో పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తున్నందున వంతెనపై ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. సందర్శకులు ఘాట్ల వద్ద నీళ్లలోకి దిగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేయించేందుకు ఇటీవల జిల్లాలో పర్యటించిన రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేయాలని, ఆర్ అండ్ ఆర్ కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజలకు పూర్తిస్థాయిలో సదుపాయాలను కల్పించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు, డిఈ నాగేశ్వరరావు, తహసిల్దార్ నందిని, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహణ

అక్షర కలం: రంగారెడ్డి

ప్రపంచ తల్లిపాల వారోత్సవం (ఆగస్టు 1 నుండి 7 వరకు) సందర్భంగా నేడు కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్ మయి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్ మయి మాట్లాడుతూ, ప్రతి శిశువుకు పుట్టిన గంటలోపే తల్లిపాలు అందించడం అత్యంత అవసరమని తెలిపారు. తొలి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం వరకు తల్లిపాలను కొనసాగిస్తూ, వయస్సుకు తగిన పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే కాకుండా




వ్యాధినిరోధక శక్తిని పెంపొందించి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయని తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ, తల్లిపాల ప్రాముఖ్యతపై సమాజంలో మరింత అవగాహన పెంపొందించేందుకు ఆరోగ్య శాఖ విస్తృత కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ప్రతి గర్భిణీ, బాలింతకు తల్లిపాలపై సరైన అవగాహన కల్పించడం ద్వారా శిశు మరణాలను తగ్గించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా కోఆర్డినేటర్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ అనూరాగిణి రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారి శ్రీమతి శాంత శ్రీ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ షీబా హయత్, సీడీపీవో కవిత మాట్లాడుతూ తల్లిపాల వల్ల తల్లి, బిడ్డ ఇద్దరికీ కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించి, ప్రతి తల్లి తప్పనిసరిగా శిశువుకు తల్లిపాలను అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీమతి మంజుల, ఏరియా ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, బాలింతలు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కారేపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్

అక్షర కలం/ కారేపల్లి :

కారేపల్లి పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ కు నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. సెక్టర్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన



పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. రౌడీ షీటర్లపై దృష్టి పెట్టాలని, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితుల ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాగర్, ఎస్సై గోపి పాల్గొన్నారు.

## సీనియర్ కళాకారుడు వేముల పోచమల్లుకు ఘన నివాళి

వీణవంక, ఆగస్టు 4 (అక్షర కలం):

వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన సీనియర్ కళాకారుడు వేముల పోచమల్లు సోమవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మంగళవారం కనపర్తి గ్రామంలోని ఆయన నివాసానికి



చేరుకున్న కళాకారులు, నాయకులు భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు గోనెల సమ్మన్న ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగోజు రవీంద్రచారి, జిల్లా అధ్యక్షుడు పంజాల శ్రీధర్ గౌడ్, జమ్మికుంట మండల అధ్యక్షుడు వేముల అశోక్, వీణవంక మండల అధ్యక్షుడు ముత్యాల హుస్సేన్ నాయి, దాసరి కొమురెల్లి, పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట

# నా అటిట్యూడ్ వల్లే జట్టులో చోటు కోల్పోయా




### ఎప్పుడూ కెప్టెన్సీ కోసం ఆడలేదు..

### ఓ ఇంటర్వ్యూలో హార్దిక్ పాండ్యా ఆసక్తికర వ్యాఖ్యలు

**కెరీర్ ప్రారంభంలో తన ఆట కంటే అటిట్యూడ్ నచ్చకనే జట్టు నుంచి తప్పించేవారని హార్దిక్ పాండ్యా తెలిపాడు. అప్పుడు తనకు ఈ విషయం తెలిసేది కాదని చెప్పుకొచ్చాడు. గాయంతో భారత జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. బెంగళూరులోని బీసీసీఐ సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. టీమిండియా తదుపరి వైట్ బాల్ సిరీస్‌లు ఆడేందుకు సిద్దమవుతున్నాడు.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హార్దిక్ పాండ్యా తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను ఎప్పుడూ కెప్టెన్సీ కోసం ఆడలేదని, జట్టు కోసమే ఆడానని తెలిపాడు. 'సారథ్యం విషయానికి వస్తే.. నాకు నేను ఎప్పుడూ సందేహించలేదు. ఎందుకంటే నేను ఎప్పుడు పదవులు కోసమో లేక నా మాట నెగ్గించుకోవడానికో ఆడను. నేను కెప్టెన్ కాకపోయినా జట్టులో నాయకుడిలాంటి వాడినని భావిస్తాను.**

జట్టులో నాది ఒక ప్రత్యేకమైన, ప్రభావవంతమైన పాత్ర అని నాకు తెలుసు. నేను చెప్పే మాటలను జట్టులో 11 మంది ఆటగాళ్లు వింటారు.నాయకుడిగా ఉండటానికి కెప్టెనే కానవసరం లేదనేది నా నమ్మకం. ఒక ఆటగాడిగా కూడా నాయకుడిగా ఉండవచ్చు. నేను చాలా అదృష్టవంతుడిని, కృతజ్ఞుడిని అని భావిస్తున్నా. నేను కెప్టెన్సీ కోసం ఎప్పుడూ ఆడలేదు. ప్రతి క్రికెటర్ కల దేశానికి ప్రాతినిథ్యం వహించడమే. కానీ కెప్టెన్సీ అనేది ఒక అదనపు గౌరవం. అయితే ఆ సంతోషం నాకు కొద్ది నిమిషాలు మాత్రమే నిలిచింది. ఆ తర్వాత జట్టును ఎలా మెరుగుపర్చగలననే ఆలోచించాను. ఆ సమయాన్ని నేను ఆస్వాదించాను. అయితే వాటిని నేను మనసుకు తీసుకోను. ఎందుకంటే అవి ఏ క్షణంలోనైనా మనల్ని విడిచివెళ్లిపోవచ్చు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం నాకు ముఖ్యం కాదు. ఎందుకంటే అది నాకు అనవసరం. నా పనితో నేను సంతోషంగా ఉన్నానా లేదా? అన్నదే నాకు ముఖ్యం. నేను క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకోవడానికి ప్రధాన కారణం నా మనసును ఉత్తేజపరుచుకొని, ఆ పాత ఉత్సాహాన్ని తిరిగి పొందడమే. కేవలం ఆటను ఆస్వాదించడానికే ప్రయత్నిస్తాను.నేను కష్టపడేది కేవలం నా కోసమే. నా సంతోషం, మనశ్శాంతి కోసమే, ఇతరుల కోసం కాదు. అంతా సవ్యంగా సాగినప్పుడు నేను విమర్శకులపై ప్రతీకారం తీర్చుకున్నానని అందరూ అనవచ్చు. కానీ అది నా ఉద్దేశం ఏ మాత్రం కాదు. నాకు నేను సంతృప్తి చెందడమే నా ఏకైక లక్ష్యం. నేను వచ్చిన నేపథ్యం. నా ప్రయాణం ఆధారంగా నేను ప్రత్యేకంగా నిలబడాల్సి వచ్చింది. నా వ్యక్తిత్వం మొదటి నుంచి పూర్తిగా భిన్నంగా ఉండేది. అందుకే నేను ఎదిగే క్రమంలో చాలా సమస్యలను ఎదుర్కొన్నాను.నాకు రంగురంగుల వస్తువులు అంటే ఇష్టం.నేను ఎప్పుడూ చురుకుగా.. హాస్య భరితంగా ఉండేవాడిని. నేను సాధారణ సాంప్రదాయ క్రికెటర్లలా కాకుండా.. కాస్త భిన్నమైన వ్యక్తిని. ఇప్పుడు అది నాకు అనుకూలంగా ఉండొచ్చు. కానీ తొలినాళ్లలో నన్ను చాలా జట్టు నుంచి తొలగించారు. పరుగులు చేయనందవల్ల కాదు.. నా అటిట్యూడ్ నచ్చకనే జట్టు నుంచి తప్పించేవారు. అప్పుడు అటిట్యూడ్ అంటే ఏంటో కూడా నాకు తెలియదు. దాని గురించి నాకేమీ అవగాహన కూడా లేదు.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు.

# విండీస్ టీమ్‌లో భగ్గుమన్న విభేదాలు!

వెస్టిండీస్ హెడ్ కోచ్ డారెన్ సామీపై ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ అల్జారీ జోసెఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తానేం డారెన్ సామీ తొత్తును కాదని, వెస్టిండీస్ ఆటగాడినని స్పష్టం చేశాడు. వ్యక్తిగత కక్షతో తన గురించి అవాస్తవాలు మాట్లాడటం డారెన్ సామీకి తగదని హితవు పలికాడు. తన గురించి అన్నీ తెలిసి కూడా ఎందుకు అసత్యాలు మాట్లాడాడో అర్థం కావడం లేదన్నాడు.డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో భాగంగా సొంతగడ్డపై పాకిస్థాన్‌తో వెస్టిండీస్ రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడుతోంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను వెస్టిండీస్ గెలిచి 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అయితే ఈ సిరీస్‌కు అల్జారీ జోసెఫ్ దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతోనే అల్జారీ జోసెఫ్ ఈ సిరీస్ ఆడటం లేదని వెస్టిండీ క్రికెట్ బోర్డు ప్రకటించింది. కానీహెడ్ కోచ్ డారెన్ సామీ మాత్రం భిన్నమైన కారణాన్ని చెప్పాడు. అల్జారీ జోసెఫ్ ఉద్దేశపూర్వకంగానే జట్టు సెలెక్షన్‌కు దూరంగా ఉన్నాడని, పాకిస్థాన్‌తో ఆడటానికి అతను నిరాకరించాడని తెలిపాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. పాకిస్థాన్ మీడియాతో పాటు అభిమానులు అల్జారీ జోసెఫ్‌పై విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించిన అల్జారీ జోసెఫ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'ఈ సిరీస్‌కు ముందు నేను మా హెడ్ కోచ్‌తో మాట్లాడాను. విండీస్ బోర్డుతో కూడా చర్చించాను. ఆ సమయంలోనే బోర్డు నేను వ్యక్తిగత కారణాల వల్ల దూరమయ్యానని ప్రకటించింది. అన్ని విషయాలు తెలిసి కూడా సామీ అలా ఎందుకు చెప్పాడో నాకు అర్థం కావడం లేదు. అతని వ్యాఖ్యలు ఎక్కడికి దారితీస్తాయో నాకు తెలుసు. నా గురించి తెలిసి కూడా ఇలా మాట్లాడటం ఎందుకు? నిజానికి ఈ ఏడాది నేను ఆటకు దూరంగా ఉన్నా. కండరాల నొప్పి కారణంగా నా శరీరం సహకరించడం లేదు. టెస్ట్ ఫార్మాట్ ఆడేందుకు నేను ఏ మాత్రం సిద్దంగా లేను. ఇవన్నీ తెలిసి కూడా సామీ నాకు వ్యతిరేకంగా మాట్లాడాడు. ఇలా సమయం, సందర్భం లేకుండా ఎలా మాట్లాడుతారు? నేను ప్రొఫెషనల్‌క్రికెటర్‌ను. నా పనిని నేను చేసుకుంటా. నేను వెస్టిండీస్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నా.నేనేం డారెన్ సామీ తొత్తును కాదు. కాబట్టి ఈ వ్యాఖ్యలతో నాకు ఒరిగేదేం లేదు. అయినా నేనేం జట్టు సభ్యులను స్నేహితులుగా మార్చుకునేందుకు ఆడటం లేదు. వెస్టిండీస్ ప్రజలకు ప్రాతినిథ్యం వహిస్తున్నా. ఎవర్నీ పట్టించుకోకుండా నా బాధ్యతనే నేను నిర్వర్తిస్తాను.'అని అల్జారీ జోసెఫ్ పేర్కొన్నాడు. ఈ ఇద్దరి వ్యాఖ్యలు వెస్టిండీస్ క్రికెట్‌లోని విభేదాలను బయటపెట్టాయి. వెస్టిండీస్, పాకిస్థాన్ మధ్య రెండో టెస్ట్ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA




# కొరియన్ కనకరాజు ట్రైలర్ విడుదల

వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితిక నాయక్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం మూవీ ట్రైలర్‌ను విడుదల చేసింది. థ్రిల్, హాస్యం, హారర్ అంశాలను మేళవించి మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. సత్య కీలక పాత్ర పోషిస్తున్న ఈమూవీకి తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. కొరియన్ కనకరాజు పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగించగా.. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఉన్న హైప్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. తాజా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. ఈ సినిమా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. అనంతపురానికి చెందిన ఓ సాధారణ యువకుడు, కొరియన్ మాఫియా ప్రపంచం మధ్య జరిగే ఆసక్తికర పరిణామాలే కథకు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. హారర్, కామెడీ, యాక్షన్ అంశాలను దర్శకుడు మేర్లపాక గాంధీ వినోదాత్మకంగా రూపొందించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ రెండు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఒకవైపు అనంతపురం యువకుడిగా మాస్ బాడీ లాంగ్వేజ్‌తో అలరిస్తూనే, మరోవైపు కొరియన్ మాఫియా డాన్ పాత్రలో స్టైలిష్ లుక్, స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. రెండు పాత్రలకు భిన్నమైన హావభావాలు, బాడీ లాంగ్వేజ్, మేకోవర్‌తో వరుణ్ తేజ్ చూపించిన వైవిధ్యం అభిమానులను ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌లో నటుడు సత్య చెప్పిన పంచ్ డైలాగులు నవ్వులు పూయిస్తున్నాయి. ఆయన కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ట్రైలర్‌ను చూసిన ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. హీరోయిన్ రిథికా నాయక్ తన గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు మంచి ఆదరణ పొందగా, ట్రైలర్‌లో ఎస్. థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా యాక్షన్, హారర్ సన్నివేశాల్లో థమన్ సంగీతం సినిమాకు అదనపు బలంగా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, సెట్స్, సాంకేతిక నాణ్యత సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలియజేస్తున్నాయి.ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'కొరియన్ కనకరాజు' ఇప్పటికే మంచి పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి. హారర్, కామెడీ, యాక్షన్, ఎమోషన్‌లతో కూడిన పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# జూలో రెండు జంతువులను దత్తత తీసుకున్న అన్నా కొణిదెల

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల (అన్నా లెజినోవా) మరోసారి తన సేవా దృక్పథంతో ప్రశంసలు అందుకుంటున్నారు. గత కొంతకాలంగా సోషల్ మీడియాలో చురుకుగా ఉంటున్న ఆమె.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తనకున్న గౌరవాన్ని తరచూ పంచుకుంటూ అభిమానులకు మరింత చేరువవుతున్నారు.రష్యాలో జన్మించినప్పటికీ భారతీయ ఆచారాలను పాటిస్తూ పూజలు, పండుగలు, కుటుంబ వేడుకల్లో సంప్రదాయ దుస్తులతో కనిపించే అన్నా కొణిదెలకు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి ఆదరణ ఉంది. ఇప్పుడు ఆమె తీసుకున్న మరో నిర్ణయం అందరి ప్రశంసలను అందుకుంటోంది. తాజాగా అన్నా కొణిదెల హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని రెండు జంతువులను దత్తత తీసుకున్నారు. అందులో ఒకటి ఆసియా ఏనుగు, మరొకటి రాయల్ బెంగాల్ టైగర్. ఈ జంతువుల ఆహారం, వైద్య సంరక్షణతో పాటు ఇతర నిర్వహణ ఖర్చులను ఇకపై ఆమె భరిస్తారని సమాచారం. జూ పార్క్‌లో ఆయా జంతువుల వద్ద అన్నా కొణిదెల దత్తత తీసుకున్నట్లు ప్రత్యేక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఇంతకుముందు పవన్ కళ్యాణ్ కూడా విశాఖపట్నం జూలో జిరాఫీలను దత్తత తీసుకుని జంతు సంరక్షణకు తన వంతు సహకారం అందించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో అన్నా కొణిదెల కూడా ముందుకు రావడం అభిమానులను ఆకట్టుకుంటోంది.

# పెళ్ళి చుట్టూ సాగే కథతో క్రేజీ కళ్యాణం

అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్, నరేష్ వీకే కీలక పాత్రల్లో నటిస్తున్న ఎంటర్‌టైనర్ 'క్రేజీ కళ్యాణం'. బద్రప్ప గాజుల దర్శకుడు. బూసమ్ జగన్ మోహన్‌రెడ్డి నిర్మిస్తున్నారు. శనివారం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో పూర్తి వినోదాత్మక చిత్రంగా దీన్ని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. సురేశ్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతం అందించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# వ్యసనాలకు దూరంగా ఉంటేనే వికసిత్ భారత్ సాధ్యం- కలెక్టర్ చంద్రశేఖర్

### జెన్ జీ తరం డ్రగ్స్ ఫ్రీగా మారాలి

### సమాచారం కోసం 1908 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఉపయోగించాలి

అక్షరకలం నల్గొండ

మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దామనిజిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.మంగళవారం నల్గొండ లోని ఎన్ జి ప్రభుత్వ కళాశాలలో సంక్షేమ, పోలీస్,ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ



విశ్వవిద్యాలయం, కళాశాల ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 10 కోట్ల మాదక ద్రవ్య రహిత ప్రతిజ్ఞ "మెగా ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుతం యువత



సామాజిక మాధ్యమాలు, డిజిటల్ , డ్రగ్స్ ,మద్యం,సిగరెట్ వంటి వ్యసనాలకు బానిసలు కావడం వల్ల వీటి వినియోగం పెరిగిందని కలెక్టర్ అన్నారు.ఒకప్పుడు డబ్బున్న వారికి మాత్రమే అందుబాటులో ఉండే డ్రగ్స్ ఇప్పుడు అందరికి అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. దీనికి వ్యవస్థతో పాటు, ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సి ఉందన్నారు. యువతరం అనేక కారణాల వల్ల మాదక ద్రవ్యాల భారిన పడుతున్నారని, దాని వల్ల వారి కెరీర్ నాశనం అవుతుందని తెలుసుకోవాలన్నారు. డ్రగ్స్ తీసుకోకుండా నిగ్రహం పాటించాలని, ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడితే వ్యక్తిగతంగా, కుటుంబం, సమాజం ప్రభావితమవుతాయని అన్నారు. ఒక దశలో ఏకాకితనం ఆవహిస్తుందని అన్నారు. ఒక వేళ ఎవరైనా మాదక ద్రవ్యాల భారిన పడితే ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ చుట్టు పక్కల ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా, డ్రగ్స్ తీసుకొమ్మని బలవంతపెట్టినా, అమ్మినా 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. ఇప్పటికే నల్లగొండ జిల్లాలో 97 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. 2047 స్వాతంత్ర్య భారత శతాబ్ది ఉత్సవాల నాటికి మన దేశం ప్రపంచంలోనే మూడవ ఆర్ధిక శక్తిగా ఎదగాలంటే ముందు డ్రగ్స్ తీసుకోవడం లాంటి అలవాట్లను యువత పక్కకు పెట్టాలని అన్నారు.ఇప్పటి జెన్ జి తరం డ్రగ్స్ ఫ్రీ తరంగా ఉండాలని ఆకాంక్షించారు.గత మే లో జరిగిన " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగశీ వల్ల కలిగే నష్టాల పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఇలాంటి సామాజిక కార్యక్రమాన్ని చేపట్టి దాన్ని ముందుకు తీసుకుపోవడం అభినందనీయమని ,అలాగే ఎన్ జికళాశాల ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి విభాగాలను ఆయన అభినందించారు. అనంతరం మాదక ద్రవ్యాల నిరోధక పోస్టర్ ను ఆవిష్కరించారు. అదనపు పోలీస్ సూపరింటీండెంట్ రమేష్ విద్యార్థులచే "మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ" చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్, బ్రహ్మకుమారి రాజయోగి ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్ ఓ నగేష్, జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ ఆర్. మదన్ మోహన్, శ్రీధర్, ప్రజాపిత బ్రహ్మకుమారీస్ కుమారి మోనిక, ఎన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ సిహెచ్ సుధాకర్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు, వెంకట్ రెడ్డి, అనిల్ కుమార్,తదితరులు ఉన్నారు.

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి



అక్షరకలం బిబినగర్

యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి నియోజకవర్గ పరిధిలోని ఎన్ ఏచ్ -163 జాతీయ రహదారిపై రోడ్డు భద్రతా పనులను త్వరితగతిన చేపట్టాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ (టెక్నికల్) అండ్ రీజినల్ ఆఫీసర్ శివశంకర్ ను వారి కార్యాలయంలో కలిసి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సింగన్నగూడెం క్రాస్ రోడ్, రామకృష్ణాపురం గ్రామ క్రాస్ రోడ్, అనంతారం గ్రామ క్రాస్ రోడ్‌ల వద్ద ప్రమాదాల నివారణకు అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్లను వెంటనే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రతిపాదిత పనులకు తక్షణమే అనుమతులు మంజూరు చేసి, ప్రాధాన్యత ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ఆయన విన్నవించారు.

## వికలాంగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం --సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి

అక్షరకలం, చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం వికలాంగుల సమైక్య కేంద్రాన్ని సందర్శించిన 4వ వార్డ్ మెంబర్ సురపల్లి వెంకటేశం సందర్శించారు.ఈ సందర్భంగా వికలాంగుల సమాఖ్య సభ్యులతో సమావేశమై వారి సమస్యలు,సంక్షేమం గురించి ఆరా తీశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,వారికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహకారం అందేలా సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వికలాంగుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.వికలాంగులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వికలాంగుల సమాఖ్య సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

## దేవరకొండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు --- ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షరకలం దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని రూ.3.72 కోట్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులతో పాటు నూతన ఆరోగ్య ఉపకేంద్రం, గ్రామపంచాయతీ భవనం, తాగునీటి శుద్ధి కేంద్రాలను ప్రారంభించారు. పీఏ పల్లి మండలం నీలంనగర్ స్టేజ్ వద్ద సూరెపల్లి నుండి అంగడిపేట వరకు (చిలకమర్రి, నీలంనగర్ గ్రామాల మీదుగా) రూ.372.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నాణ్యమైన బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే రైతులు తమ పంటలను మార్కెట్లకు వేగంగా తరలించడానికి, అత్యవసర వైద్య సేవలకు ప్రయాణ సమయం తగ్గి రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గుడిపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి అధికారులతో సమీక్షించారు. గ్రామీణ ప్రజలకు, గర్భిణీలకు, వృద్ధులకు ఇంటి వద్దకే మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. రోగులకు ఆత్మీయతతో సేవలందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. గుడిపల్లి మండలం భీమనపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, అనంతరం కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ మరియు సర్పంచ్ కసిరెడ్డి శ్రావణి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. రూ.5 లకే సురక్షిత తాగునీటి క్యాన్ అందించే ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదారంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

అక్షరకలం బిబినగర్



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మాదారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మందడి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తల్లిపాలు పుట్టిన శిశువుకు అమృతం లాంటివని, పాలలో ఉండే పోషక విలువలు పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని విశేషంగా పెంచుతాయని తెలిపారు. బిడ్డ జన్మించినప్పటి నుండి రెండేళ్ల వరకు క్రమం తప్పకుండా తల్లిపాలను కొనసాగిస్తూ, తగిన అదనపు అనుబంధ పోషకాహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పోలేపాక గణేష్, ఎంపీపీస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్రవంతి, అంగన్వాడీ టీచర్ ధనలక్ష్మి, మాదారం తండా అంగన్వాడీ టీచర్ లలితతో పాటు స్థానిక గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిధులొచ్చాయ్

### ఎత్తిపోతల పనుల్లో వేగం పెంచండి

### వారంలోపు చెల్లింపులు పూర్తి కావాలి

### 15 రోజుల్లో పనులు ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





ఎత్తిపోతల పథకాల భూసేకరణ పెండింగ్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినందున ఆయా ఎత్తిపోతల పథకాల కింద జిల్లాలో చేస్తున్న పనులన్నింటినీ రెండింతలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీలను ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ఎత్తిపోతల పథకాల భూసేకరణ , చెల్లింపులు తదితర అంశాలపై ఇంజనీరింగ్ అధికారులతో పాటు, ఏజెన్సీ లతో సమీక్షించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎత్తిపోతల పథకాల కింద సేకరించిన భూములకు సంబంధించి రైతులకు చేయాల్సిన చెల్లింపులకు గాను నిధులను విడుదల చేసినందున, అవార్డు లనువెంటనే పాస్ చేయాలని, సేకరించిన భూములన్నింటిని ఆయా ప్రాజెక్టుల కింద నీటిపారుదల శాఖ అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. అలాగే పనులు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు వెంటనే పనులను ప్రారంభించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయా ఎత్తిపోతల పథకాల వారిగా సమీక్షిస్తూ పెండ్లిపాకల రిజర్వాయర్ కు సంబంధించి ఎస్ డి సి యూనిట్ -1 కింద ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి చెల్లింపులను ఈ వారంలోపు పూర్తిచేయాలని, తక్షణమే భూముల పొజిషన్ ను ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలని, 15 రోజుల్లో ఏజెన్సీ పనులు ప్రారంభించాలన్నారు. అలాగే డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులపై దృష్టి సారించాలని చెప్పారు. ఎత్తిపోతల పథకాల కింద సేకరించిన భూముల రికార్డులను అన్ని స్థాయిలో భద్రపరచాలని, భూసేకరణ తర్వాత సంబంధిత భూములు ఇంకా భూభారతి పేరుపై ఉన్నది లేక పట్టాదారు పేరుపై ఉన్నదో పరిశీలించి చూడాలని చెప్పారు . ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కుడి మెయిన్ కెనాల్ కు సంబంధించి పెగ్ మార్కింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు . కిష్టారాంపల్లి, అంబా భవాని ఎత్తిపోతల పథకాల భూ సేకరణను కలెక్టర్ సమీక్షించారు. శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, స్పెషల్ కలెక్టర్ రమాదేవి,ఆర్డీవోలు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

అక్షర కలం, చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే జైపాల్ రెడ్డి కి షాలువా కప్పి,సన్మానం చేసి ఆయనతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్,చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్,నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,మల్లారెడ్డి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్రి మల్లేశం,గిరి,శేఖర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి సిమెంట్ బెంచీలు, 108 సిబ్బందికి బెడ్లు విరాళం

శంకరపట్నం, ఆగస్టు 4 (అక్షర కలం):

శంకరపట్నం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల సౌకర్యార్థం మంగళవారం ఐదు సిమెంట్ బెంచీలు, 108 అంబులెన్స్ సిబ్బందికి బెడ్లను విరాళంగా అందజేశారు. ఆముదాలపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ గొట్టే జమదగ్ని తన సతీమణి దివంగత పాపకుమారి జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని అందించారు.ఈ సందర్భంగా జమదగ్ని మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులు సౌకర్యంగా కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



అనంతరం వైద్యాధికారులు, సిబ్బంది ఆయనను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గొట్టే శ్రవణ్ కుమార్, ఆయుష్ వైద్యురాలు డాక్టర్ సంధ్య, పల్లె దవాఖాన వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్యాల కళ్యాణ మండపం స్థలాన్ని వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలి -- బీఆర్ఎస్ నాయకులు

అక్షరకలం చిట్యాల



నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని సర్వే నంబర్ 649లో కళ్యాణ మండపం కోసం 2002లో ప్రజల విరాళాలతో కొనుగోలు చేసిన ఎకరం 12 గుంటల భూమిని సేల్ అగ్రిమెంట్ ప్రకారమే తక్షణమే మున్సిపాలిటీ పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని బీఆర్ఎస్ నాయకుడు బొబ్బల శివశంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ప్రతిపాదిత స్థలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భువనగిరి రోడ్డు ముఖద్వారాన ఉన్న ప్రధాన భూమికి బదులుగా వెనుక వైపు భూమిని కేటాయించేందుకు కొందరు రాజకీయ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల సొమ్ముతో కొనుగోలు చేసిన అసలు స్థలాన్ని కాపాడాలని, దీనిపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంలను కలవనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజా ఆస్తి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్, ఎస్సై, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# పాఠశాల విద్యార్థులకు ఉచిత యూనిఫారాల పంపిణీ




**అక్షరకలం బిబినగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫారాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావుల రాజు, ఉప సర్పంచ్ కసగౌని నవనీత ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు యూనిఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భూపతి రెడ్డి, గ్రామ సంఘం ఓ మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రజావాణి, సీసీ పరశు రామ్, విఓఏ నవ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాలతో కూలే దశలో పూరిగుడిసెలు.. పట్టించుకోని పంచాయతీ పాలకవర్గం -- చిన్న ఘనపూర్ ఎస్సీ కాలనీ వాసుల ఆవేదన






**కొల్చారం, ఆగస్టు 04 ( అక్షర కలం):**

మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో కురుస్తున్న వర్షాల కారణంగా పలువురు నిరుపేదల పూరిగుడిసెలు కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మూడో వార్డులోని మూడు కుటుంబాల పూరిగుడిసెల్లోకి వర్షపు నీరు చేరడంతో ఎప్పుడు కూలిపోతాయోనన్న భయంతో వారు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. పలుమార్లు గ్రామపంచాయతీ పాలకవర్గం దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపించారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను పదేపదే ఆదేశిస్తున్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. వర్షపు నీరు గుడిసెల్లోకి చేరడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో రాత్రింబవళ్లు గడుపుతున్నామని బాధిత కుటుంబాలు వాపోయాయి. ఇప్పటికైనా జిల్లా, మండల అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకర స్థితిలో ఉన్న పూరిగుడిసెలను పరిశీలించి, బాధిత కుటుంబాలకు తాత్కాలిక నివాస సౌకర్యం కల్పించడంతో పాటు శాశ్వత పరిష్కారం చూపించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# జైల్ భరో ను జయప్రదం చేయండి

**అక్షర కలం/ సింగరేణి :**

సింగరేణి: కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ఆగస్టు 10న జరగనున్న జైల్ భరో ను జయప్రదం చేయాలని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర పిలుపునిచ్చారు. కారేపల్లి పి హెచ్ సి లో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జనరల్ బాడీ సమావేశం యూనియన్ మండల అధ్యక్షురాలు వాంకుడోత్ కమల అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే విధంగా ప్రజా ఉద్యమాలు జరగాలని అప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. స్వాతంత్రోద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్మికులు, రైతులు,వ్యవసాయ కార్మికులు కు ఎంతో నష్టం చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని అప్పుడే కార్మికుల హక్కులు కాపాడబడతాయని ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను కార్పోరేట్ల దోపిడీకి కార్మికులను గురి చేయడం దుర్మార్గమని ఇది ప్రజా ప్రభుత్వం కాదని భారత రాజ్యాంగాన్ని అనుసరించి పాలించే చట్టబద్ధ




ప్రభుత్వం కాదని విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేరు మార్చి 125 పని దినాలనే పేరుతో 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు అనే పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి ప్రజల ఉపాధిని దెబ్బతీస్తున్నదని దీనిలో భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర పేదలు తీవ్రంగా నష్టపోతారని విమర్శించారు. రైతు నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులు నడ్డి విరిచి వారి పోరాటానికి బెదిరిపోయి క్షమాపణలు చెప్పి నల్ల చట్టాలు రద్దు చేస్తూ చెప్పిన కనీస మద్దతు ధర చట్టం ఇంతవరకు చేయలేదని ఇది రైతులను మోసం చేయడమేనని అది కాకుండా కొత్తగా రైతుల మోటార్లకు మీటర్లు బిగించి రీఛార్జ్ రూపంలో నీరు వాడుకొని రైతులపై పన్ను భారాలు వేయడానికి విద్యుత్ చట్టాన్ని తెస్తున్నదని ఇది ముమ్మాటికి రైతు నల్ల చట్టాల అమలులో భాగమేనని,ఈ కారణంగా పేదలకు అందుతున్న ఉచిత విద్యుత్తు మృగ్యమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం విషయంలో న్యాయ పోరాటం చేస్తామనడం మరియు విద్యుత్ చట్టం అమలుకు కేంద్రంపై పోరాడకుండా కొత్త డిస్కములు ఏర్పాటు చేయడం వంటి చర్యలు కేంద్ర ప్రభుత్వానికి సాగిలపడినని విమర్శించారు.ఈ సమస్యల వల్ల భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆ విధానాలను వెనుకకు తీసుకునే విధంగా ఆశా వర్కర్స్ కు 18 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని, ఇతర పనులను చేయించవద్దని, పని భారం తగ్గించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్లతో జరిగే ఆగస్టు 10న జరగనున్న జైలు భరో కార్యక్రమంలో ఆశా లందరూ పాల్గొనాలని కే నరేంద్ర పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు జిల్లా నాయకురాలు,పద్మ, జంగా కళ్యాణి, ఈసం ఈశ్వరి, సరస్వతి, వై పద్మ, ఆధర్ల దేవకరణ, మేదరి కుమారి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు

# నల్గొండలో 'బుద్ధవనం' కూడలి కూల్చివేతకు యత్నం

**ప్రజా, దళిత, బిసి సంఘాల ధర్నా**

**అధికారుల జోక్యంతో పునరుద్ధరణ**

**కాంట్రాక్టర్‌పై చర్యలకు డిమాండ్**

**అక్షరకలం నల్గొండ**

గత కేసీఆర్ ప్రభుత్వంలో స్థానిక మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి హయాంలో నల్గొండ నగరాన్ని సుందరీకరించే ప్రక్రియలో భాగంగా మర్రిగూడ బైపాస్ రోడ్డు వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలతో పాటు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన 'బుద్ధవనం' కూడలి వివాదానికి కేంద్రబిందువుగా మారింది. సుందరమైన బొమ్మలు, పూలతోటలు, ట్యాబ్ జలపాతం, విద్యుత్ కాంతులతో అలరారుతూ, సెలవు రోజుల్లో కుటుంబసమేతంగా వచ్చి ఆనందించే ఈ ప్రాంతాన్ని బైపాస్ రోడ్డు విస్తరణ సాకుతో తొలగించేందుకు కాంట్రాక్టర్ ప్రయత్నించడం తీవ్ర కలకలం రేపింది.?అక్కడే ఉన్న కేసీఆర్ ప్రభుత్వ హయాం నాటి శిలాఫలకాన్ని తొలగించి, బేస్మెంట్‌ను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు, దళిత, బీసీ సంఘాలు, వామపక్ష నాయకులు ఒక్కసారిగా అడ్డుకొని బైపాస్ రోడ్డు వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. స్థానిక మంత్రి తన అనుయాయుల భూములకు ప్రయోజనం చేకూర్చేందుకే రింగ్ రోడ్డు పేరుతో నగరం గుండా ప్రణాళిక మార్చి, ఎంతో మంది సాధారణ ప్రజల ప్లాట్లకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని మండిపడ్డారు. మహానేతలైన అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు లేదా బుద్ధవనానికి ఏమాత్రం నష్టం వాటిల్లినా






సహించేది లేదని స్పష్టం చేశారు. వెంటనే తొలగించిన శిలాఫలకాన్ని పునఃప్రతిష్ఠించాలని, ధ్వంసం చేసిన బేస్మెంట్‌ను యథావిధిగా నిర్మించాలని, నిబంధనలు ఉల్లంఘించిన కాంట్రాక్టర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

**-- తక్షణ పునరుద్ధరణ..**

పరిస్థితి విషమించడంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, సంబంధిత అధికారులతో మాట్లాడి కాంట్రాక్టర్‌తో చొరవ తీసుకున్నారు. ధర్నా ప్రదేశంలోనే తొలగించిన శిలాఫలకాన్ని తిరిగి ఏర్పాటు చేయించడమే కాకుండా, ధ్వంసమైన బేస్మెంట్‌ను వెంటనే కాంక్రీట్‌తో పునర్నిర్మించడంతో ఆందోళన తాత్కాలికంగా సమసిపోయింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దొడ్డి రమేష్, మాజీ ఎంపీపీ బొజ్జ వెంకటయ్య, పెరిక కరణ్ జయరాజ్, సిపిఎం నాయకులు పాలడుగు నాగార్జున, ఎమ్మార్పీఎస్ నాయకులు బకరం శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు అయితగోని జనార్ధన్, మాజీ కౌన్సిలర్ గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, బీపంగి యాదయ్య, చందు వంశీ, కదారి యాదయ్య, బొజ్జ దేవయ్యలతో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి చంద్రయ్య**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 04:**

ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంతో పాటు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారి, మున్సిపల్ చైర్‌పర్సన్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాళ్లతో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగిన ముల్కలగూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణంలో నిల్వ ఉన్న వర్షపు నీటిని పరిశీలించి, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమీప ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను తాత్కాలికంగా తరలించిన చర్యను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులను తరలించిన సమీప ప్రభుత్వ పాఠశాలను సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ప్రతికూల పరిస్థితులలోనూ విద్యా బోధన నిరంతరాయంగా



కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులలో ఎలాంటి ఆందోళన లేకుండా సానుకూల వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన అన్ని సౌకర్యాలను వెంటనే అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి తరగతి గదులు, గ్రంథాలయం, త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలపై అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, గ్రంథాలయ వినియోగం, క్రమబద్ధమైన బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొనేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో పర్యటించిన ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించారు. మండల తహశీల్దార్‌తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి నిర్మాణాల పురోగతి, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, ఎదురవుతున్న సమస్యలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించి ఓపి నమోదు, ఔషధ నిల్వ రిజిస్టర్లు, తల్లి–శిశు ఆరోగ్య సేవల రికార్డులు, టీకాల నమోదు వివరాలను పరిశీలించారు. దవాఖానలో మందుల లభ్యత, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణపై వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను సందర్శించి తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, వంటశాల, భోజనశాల, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం ప్రతిరోజూ అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరు మెచ్చిన ఉపాధ్యాయుడు దేవరాజ్

**పుస్తక విద్యతో పాటు ఆచరణాత్మక బోధనకు పెద్దపీట**

**పంట పొలాల్లో ఆర్గానిక్ వ్యవసాయంపై ప్రత్యేక తరగతులు**

**దాతల సహకారంతో మెరుగైన వసతులు**

**రాష్టస్థాయికి ఉపాధ్యాయుడు దేవరాజ్ సైన్స్ ప్రాజెక్ట్**

**అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ ఇతరులకు స్ఫూర్తిగా ఉపాధ్యాయుడి కృషి.. రఘునందన్ రావు ఎంపీ,ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య, విద్యాశాఖ అధికారులు, మాజీ మంత్రి హరీష్ రావు , చేతుల మీదుగా అవార్డు**

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 04:**

నారాయణరావుపేట మండల కేంద్రానికి చెందిన చేగూరి దేవరాజ్ 2018లో ఈ పాఠశాలకు వచ్చారు. 2018 కి ముందు ఈ పాఠశాల విద్యార్థుల సంఖ్య 74 వచ్చిన తర్వాత మాత్రమే కానీ ఆయన గ్రామంలో తనకు అంతకుముందే ఉన్న సాన్నిహిత్యంతో మిత్రులు, ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయుల చొరవతో ఈ సంఖ్యను 140 మందికి పెంచారు. గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధుల పిల్లలు కుడా ఈ పాఠశాలలో చదవడం గమనార్హం.కేవలం తరగతి గది నాలుగు గోడలకే పరిమితం కాకుండా, విద్యార్థులకు సర్వతోముఖాభివృద్ధిని అందించేలా ఓ ఉపాధ్యాయుడు చేస్తున్న కృషి నేడు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తోంది. పాఠశాల విద్యను సరికొత్త ఒరవడిలో నడిపిస్తూ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నారు నాంచారుపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు దేవరాజ్.

"క్షేత్రస్థాయి ప్రదర్శనలతో అభ్యాసన"

సాధారణంగా పాఠశాలల్లో కేవలం సిలబస్ పూర్తి చేయడంపైనే దృష్టి పెడతారు. కానీ, ఉపాధ్యాయుడు దేవరాజ్ మాత్రం చదువుతో పాటు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీస్తున్నారు. పాఠ్యాంశాలను ప్రత్యక్షంగా చూపించడం ద్వారా పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్నారు.

"పంట పొలాల్లో ఆర్గానిక్ వ్యవసాయ పాఠాలు"

ఈ ఆధునిక కాలంలో భావితరాలకు వ్యవసాయంపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని భావించిన ఆయన, వినూత్న రీతిలో విద్యార్థులను నేరుగా పంట పొలాలకు తీసుకెళ్తున్నారు. అక్కడ వారికి ఆర్గానిక్ (సేంద్రీయ) వ్యవసాయం ప్రాముఖ్యత, రసాయనిక ఎరువుల దుష్ప్రభావాలు, ప్రకృతి సిద్ధమైన సాగు విధానాలపై తరగతులు నిర్వహిస్తూ వ్యవసాయంపై మమకారాన్ని పెంచుతున్నారు.

"పెరిగిన విద్యార్థుల సంఖ్య"

ఉపాధ్యాయుడి వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థులపై ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఫలితంగా ఆ పాఠశాలపై నమ్మకం పెరిగి, విద్యార్థుల సంఖ్య 74 మంది నుంచి ఏకంగా 140కి పెరిగింది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడిని ప్రగతి పథంలో నడిపిస్తున్న తీరుకు ఇది నిదర్శనం.

"దాతల సహకారంతో మెరుగైన వసతులు"

ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరతను తీర్చడానికి ఉపాధ్యాయుడు దేవరాజ్ స్థానిక దాతలను ముందుకు తీసుకువస్తున్నారు. దాతల సాయంతో పాఠశాలకు అవసరమైన అనేక ఆధునిక వసతులను సమకూరుస్తున్నారు. తరగతి గదుల మెరుగుదల, డిజిటల్ లెర్నింగ్ పరికరాలు, తాగునీరు, విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్ మరియు స్టేషనరీ వంటి సౌకర్యాలను సమకూర్చడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

"రాష్టస్థాయికి ఉపాధ్యాయుడు దేవరాజ్ సైన్స్ ప్రాజెక్ట్"

సైన్స్ రంగంలో ఉపాధ్యాయులు, విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేలా చేపట్టిన ప్రయత్నాలలో మరో మైలురాయి నమోదైంది. ఈ సంవత్సరం సైన్స్ ప్రదర్శనలో భాగంగా ఉపాధ్యాయుడు దేవరాజ్ రూపొందించిన వినూత్న సైన్స్ ప్రాజెక్ట్ ప్రతిష్టాత్మకమైన రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ విజయం స్థానికంగా విద్యావర్గాల్లోనూ, ఉపాధ్యాయ లోకంలోనూ ప్రశంసలు అందుకుంటూ గర్వకారణంగా నిలిచింది.

"అభినందనలు, పురస్కారాలు"

దేవరాజ్ సేవలను గుర్తించిన ఆయనను అభినందించారు. ఆయన చేసిన సేవలకు ప్రతిఫలంగా రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు మరియు జిల్లా కలెక్టర్ కే. హేమావతి, మరియు ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య ,మరియు జిల్లా విద్యాశాఖాధికార్లు, చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు.ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఆయన సాధించిన ఈ ప్రగతి సమాజానికి చక్కటి సందేశాన్ని ఇస్తోంది.



# ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్సీ రెసిడెన్స్ అధికారి నాగరాజు



**గద్వాల్, జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్సీ రెసిడెన్స్ అధికారి నాగరాజు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, వసతి గృహాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఎమ్మెల్యేతో చర్చించినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించినట్లు సమాచారం. జిల్లాలో ఎస్సీ విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, శాఖ సూపర్డెంట్ మల్లికార్జున్, వార్డెన్లు కృష్ణయ్య, సుజాత, రామకృష్ణ, శ్రీనివాస్, రమేష్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రాశన -- తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహణ

## తల్లిపాలే శిశువుకు తొలి టీకా -- సిడిపిఓరాజేశ్వరి

**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జోగులాంబ గద్వాల్ పట్టణంలోని చింతల్‌పేట సెక్టార్ పరిధిలోని దాదర్‌పల్లి--5,3 అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాశన కార్యక్రమం, ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ, తల్లిపాలే శిశువుకు ప్రకృతి ప్రసాదించిన తొలి ఆహారం, తొలి టీకా అని అన్నారు. పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సూపర్వైజర్ వాహిని మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని కోరారు. చిన్నారుల పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం తల్లిపాల ప్రాధాన్యంపై ప్రతి తల్లి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 2వ వార్డు కౌన్సిలర్ లక్ష్మి నరసమ్మ మాట్లాడుతూ, తల్లి, శిశు ఆరోగ్య ప్రతి అర్హత కుటుంబానికి చేరేలా కృషి చేయాలని అన్నారు. తల్లిపాల వారోత్సవాల ద్వారా సమాజంలో అవగాహన పెంపొందడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. 3వ వార్డ్ కౌన్సిలర్ నాగులు యాదవ్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి కుటుంబం గుర్తించాలని, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



కార్యక్రమంలో ఏఎన్ఎం నవీన, అంగన్‌వాడీ టీచర్లు రాధిక, నాగశేషమ్మ, హెల్పర్ పావని, ఆశ వర్కర్లు హేమలత, సుజాత, చిట్టెమ్మ, శ్యామల, నర్సమ్మ, సౌజన్య, సురేఖ, గర్భిణీలు, బాలింతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దామరగిద్ద తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్:

**అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, ( ఆగస్టు, 04 )**



నారాయణపేట జిల్లా దామరగిద్ద తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ (డీటీ) ఇద్దరూ లేకపోవడంతో వారు ఎక్కడికి వెళ్లారని సీనియర్ అసిస్టెంట్‌ను ప్రశ్నించారు. వారు ఫీల్డ్ విజిట్‌కు వెళ్లినట్లు సీనియర్ అసిస్టెంట్ వివరించారు. అనంతరం రిజిస్ట్రేషన్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి, మంగళవారం ఎన్ని రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణలో ఓ మూలన ఫైళ్లను మూటకట్టి ఉంచడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫైళ్లను ప్రత్యేక గదిలో భద్రంగా భద్రపరచకుండా ఇలా నిర్లక్ష్యంగా ఎందుకు ఉంచారని సీనియర్ అసిస్టెంట్‌ను ప్రశ్నించారు. తదనంతరం పక్కనే ఉన్న ఎంపీడీవో కార్యాలయాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. మండలంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి, ప్రస్తుతం చేపడుతున్న ఉపాధి హామీ పనులు ఏమిటి, ఫామ్ పాండ్ల నిర్మాణాలు ఎంతవరకు పూర్తయ్యాయనే వివరాలను ఎంపీడీవో సాయిలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత దామరగిద్ద తండాలో శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని, ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్న పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్యపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తండాకు నూతన పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని సర్పంచ్ శరణ్ నాయక్ కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున తండా విద్యార్థులను దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పంపే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. అయితే మండల కేంద్రంలోని పాఠశాలకు వెళ్లేందుకు తండా విద్యార్థులు ఆసక్తి చూపరని, తద్వారా గైర్హాజరు అయ్యే అవకాశముందని సర్పంచ్ వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, తండాకు రెండు ప్రైవేట్ పాఠశాల బస్సులు వస్తున్నాయని, వాటిలో విద్యార్థులు వెళ్తున్నప్పుడు ప్రభుత్వ పాఠశాలకు ఎందుకు వెళ్లలేరని ప్రశ్నించారు.

ఎలాగైనా తండాకు నూతన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని సర్పంచ్ శరణ్ నాయక్ మరోసారి కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# ఆగస్టు 10న జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం:



**అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, (ఆగస్టు, 04)**

నారాయణపేట: కార్మిక, కర్షక హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఆగస్టు 10న జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆశా కార్యక్రమానికి భాగస్వామ్యంగా పాల్గొనలనే నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మంగళవారం మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రాఘవేందర్ రెడ్డికి ఆశా యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. అప్పుడు అనురాధ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం పూర్వం నుండి కార్మికులు పొందిన హక్కులను ప్యాచ్ రూపంలో మార్చి నాలుగు లేబర్ కోడ్లను యజమానులకు అనుకూలంగా తీర్చిదిద్దారని తీవ్రంగా విమర్శించారు. దేశీయ కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం తగ్గించాలని చర్యలు తీసుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల విషయంలో కూడా ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపకపోవడం సరి కాదన్నారు. అన్నదాతలకు కనీస మద్దతు ధర (మీఎ్రా)ను చట్టబద్ధం చేయాలని చాలా మంది రైతులు డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పక్కన పెడుతున్నట్టేనని వ్యాఖ్యానించారు. ఉపాధి హామీపై కూడా మాటలే మిగిలి, పాట్లు లేకుండా వాగ్దానాలతో రైతు–కూలీల పరిస్థితిని క్షీణింపజేస్తున్నట్లు అన్నారు. అనురాధ కోరినట్లు, కార్మిక–రైతుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా వివిధ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో కోఠ్యం "క్విట్ ఇండియా" ఉద్యమ స్ఫూర్తితో నిర్వహించే నిరసన ర్యాలీలు, జైల్ బరో కార్యక్రమాల్లో జిల్లా వ్యాప్తంగా ఆశా నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు. వినతిపత్రం అందజేసిన ప్రతినిధులలో ఆశా యూనియన్ నాయకులు నిర్మల, శశికళ, భాగ్యలక్ష్మి, భారతిలాంటి నేతలు పాల్గొన్నారు.

# వరి నాట్లు వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 04:**

అనునిత్యం ప్రజలు రాకపోకలు సాగించే రోడ్డుపై గుంతలు పడడంతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి కానీ, అధికారుల్లో గానీ చలనం లేదని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధి 16 వ వార్డులో భారీమాం చౌరస్తా నుండి ఎల్లమ్మ గుడికి వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా గుంతల మాయమై నీరు నిలవడంతో బిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. రోడ్డుపై నిలిచిన నీటి గుంతలలో వరి నాట్లు వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట ఎల్లమ్మ గుడి నుండి భారీమామ్ చౌరస్తా వరకు రోడ్డు పరిస్థితి దుర్భరంగా మారిపోయింది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మరొక వారం రోజుల్లోగా రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాజనర్సు హెచ్చరించారు.

# నిరుపేద మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 04:**



ఈరోజు నంగునూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన దేవులపల్లి కట్ట ఎల్లయ్య, ఈరోజు తెల్లవారుజామున 5 గంటలకు అనారోగ్యంతో మృతి చెందినాడు, విషయం తెలుసుకున్న నంగునూరు పిఏసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్, మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకి, తెలియజేయగా వారి ఆదేశాల మేరకు కోల రమేష్ గౌడ్, మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు వారి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. విషయం తెలుసుకున్న కులం పెద్ద మనుషులు స్థానిక ఎమ్మెల్యే కి పిఏసిఎస్ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో నంగునూరు గ్రామ సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, నంగునూరు బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య, దేవులపల్లి ఐలయ్య, దేవులపల్లి పెద్ద భూమయ్య, కుల అధ్యక్షుడు రాజేందర్, కట్ట నరేష్ కొమ్మన గారి బాలరాజు, దేవులపల్లి నర్సింగరావు,న్ సి టి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు,

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ ప్రియాంక.

**అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, (ఆగస్టు, 04)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక లబ్ధిదారులకు సూచించారు. దశలవారీగా ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేస్తే బిల్లులు కూడా త్వరగా మంజూరవుతాయని ఆమె తెలిపారు. మంగళవారం మద్దూరు (మండలం)మున్సిపాలిటీ పరిధిలోని భీంపూర్ గ్రామంలో రూఫ్, స్లాబ్ స్థాయిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లతో పాటు గృహప్రవేశం పూర్తయిన మరో ఇంటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామానికి మంజూరైన ఇండ్ల వివరాలను హౌసింగ్ పీడీ శంకర్ నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూఫ్ స్థాయిలో ఉన్న ఇంటి లబ్ధిదారురాలు, స్లాబ్ స్థాయిలో ఉన్న ఇంటి లబ్ధిదారురాలితో మాట్లాడి నిర్మాణ పురోగతిని తెలుసుకున్నారు.



ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది, ఎన్ని లక్షల రూపాయల బిల్లులు అందాయి, మిగిలిన పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ నెలాఖరులోగా ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన మెనూ, వంటగదిని పరిశీలించారు. పాఠశాలలో మొత్తం 50 మంది విద్యార్థులు ఉండగా, ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నట్లు తెలుసుకున్నారు. వారిలో ఒకరు భీంపూర్ పాఠశాలకు రాకుండా గతంలో విధులు నిర్వహించిన పాఠశాలకే వెళ్తున్నారని తెలుసుకున్న కలెక్టర్, వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) గోవిందరాజుకు ఫోన్ చేసి సంబంధిత ఉపాధ్యాయుడిని తక్షణమే భీంపూర్ పాఠశాలకు పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా, పాఠశాలలో అదనపు గది నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో పాటు భవనం ఫ్లోరింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయించాలని డీఈఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మున్సిపల్ చైర్‌పర్సన్ సరస్వతి, కమిషనర్ శ్రీకాంత్, తహసీల్దార్ మహేష్, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ విద్యాలయ పురస్కారం ఉపాధ్యాయుల అంకిత భావానికి పట్టం



**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 04:**

నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన స్వచ్ఛ విద్యాలయ పురస్కారం కోసం ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయ మని పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి అన్నారు. పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా నంగునూరు ఉన్నత పాఠశాలను సందర్శించిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన కార్యక్రమాల ఫలితంగా ఈ అరుదైన గౌరవం పాఠశాలకు దక్కిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని అన్నారు. విద్యతో పాటు పరిశుభ్రత, క్రమశిక్షణ, విలువల బోధనకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే నంగునూరు పాఠశాలకు ఈ గౌరవం దక్కిందని పేర్కొన్నారు. ఈ పురస్కారం జిల్లాలోని ఇతర పాఠశాలలకు సైతం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ, ఈ అవార్డు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు అందరి సమిష్టి కృషికి దక్కిన గుర్తింపని అన్నారు.

# పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడంతో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది :

## జి. జి. హెచ్ మహేశ్వరం సూపరిండెంట్ డాక్టర్ బి నాగేందర్ :

**హైదరాబాద్: ఆగష్టు 4,( అక్షర కలం న్యూస్ ):**



పుట్టిన శిశువుకు ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వడంతో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది అని మహేశ్వరం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ బి. నాగేందర్ పేర్కొన్నారు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహేశ్వరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తల్లిపాల గది ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువుకు తల్లిపాల ప్రాముఖ్యతపై బాలింతలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ ప్రపంచ తల్లి బాల వారోత్సవాల కార్యక్రమం మంగళవారం జి జి హెచ్ మహేశ్వరం సూపరిండెంట్ డాక్టర్ బి నాగేందర్ మరియు శిశు వైద్య విభాగాధిపతి డాక్టర్ అనిత మేడం గార్ల సంయుక్తా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. తల్లిపాల గదిని ప్రారంభించిన అనంతరం ఆసుపత్రిలోని బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా శిశు వైద్య విభాగాధిపతి డాక్టర్ అనిత మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ పోషకాలను అందిస్తాయన్నారు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు పురక ఆహారం ఇవ్వడం అవసరమని బాలింతలకు ఆమె సూచించారు. సమాజంలో స్తన్య పానంపై ఉన్న అపోహలను తొలగించి ప్రతి తల్లిని స్తన్యపానం ఇచ్చేందుకే ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. అనంతరం జిజిహెచ్ మహేశ్వరం సూపర్డెంట్ మరియు శిశు వైద్య విభాగాధిపతి డాక్టర్ అనిత మరియు ఆసుపత్రికి చెందిన అన్ని విభాగాల వైద్య సిబ్బంది ప్లకాడ్స్ ప్రదర్శనలతో తల్లిపాల ప్రాముఖ్యత గురించి ర్యాలీ నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ దామోదర్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా శంకర్ లతో పాటు అన్ని విభాగాల హెచ్ ఓ డి లు పీడియాట్రిక్ విభాగం వైద్యులు స్టాఫ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి విజయవంతం చేసినందుకు జిజిహెచ్ వైద్య సిబ్బందికి మహేశ్వరం జిజిహెచ్ సూపర్ ఇండెంట్ డాక్టర్ బి నాగేందర్ గారు అందరిని అభినందించారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955